

ఏఈ తీరు వివాదాస్పదం

- నాడు కుమారుడికి ఉద్యోగం ఇప్పించి..
- నేడు కార్పొరేటర్లతో నేరుగా ఢీ
- వరుస ఘటనలతో విసిగి వేసారిన కేఎంసీ అధికారులు
- ఏఈ డిప్యుటేషన్ రద్దుకు దస్త్రం సిద్ధం!

6



భద్రాచలం రామాలయంలో హనుమాన్ భక్తులు

నేడు హనుమజ్జయంతి

- ప్రత్యేక పూజలకు ముస్తాబైన ఆలయాలు
- ఖమ్మం దాసాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ కల్యాణానికి ఏర్పాట్లు
- భద్రాద్రి రామాలయంలో నేడు ప్రత్యేక పూజలు

ఖమ్మం ఖానాపురంహవేలి/ భద్రాచలం, మే 21 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లావ్యాప్తంగా గురువారం హనుమజ్జయంతి వేడుకలకు ఆలయాలు ముస్తాబయ్యాయి. జిల్లాలోని అన్ని హనుమాన్ ఆలయాలను విద్యుత్‌ద్దీపాలతో అలంకరించారు. ఖమ్మం నగరంలోని దాసాంజనేయ స్వామి ఆలయం, స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోని హనుమాన్ ఆలయం, కాల్వొడ్డు సత్యనారాయణ సమేత వీరాంజనేయస్వామి ఆలయం, పర్ణశాల రామాలయం, ప్రభాటాకీస్ రోడ్డులోని ఆంజనేయ స్వామి ఆలయంతోపాటు పలు ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం కాల్వొడ్డులోని సత్యనారాయణ సహిత వీరాంజనేయస్వామి ఆలయానికి దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎం.వీరస్వామి వచ్చి ఏర్పాట్లను పరిశీలించారు. గురువారం ఉదయం ఆలయంలో లక్ష తమలపత్ర పూజ నిర్వహిస్తున్నట్టు ఆలయ ఈవో తెలిపారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. నగరంలోని దాసాంజనేయస్వామి ఆలయంలో గురువారం ఉదయం పంచామృత అభిషేకం, విశేష పూజలు, అర్చనలు నిర్వహిస్తున్నట్టు ఆలయ ఈవో తెలిపారు. ఉదయం 10 గంటలకు శ్రీసువర్చలా సహిత హనుమాన్ కల్యాణం నిర్వహించనున్నారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సాయంత్రం హనుమాన్ చాలీసా పారాయణం ఉంటుందన్నారు. దాసాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ కల్యాణం అంగరంగవైభవంగా నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి కల్యాణంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఈవో తెలిపారు.

భద్రాద్రిలో హనుమాన్ భకుల సందడి

భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో గురువారం హనుమజ్జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. తెల్లవారుజామున 3గంటలకే ఆలయాన్ని తెరిచి సుప్రభాతసేవ నిర్వహించనున్నారు. హనుమజ్జయంతి సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని ఆంజనేయస్వామికి ప్రత్యేక అభిషేకం, తమలపాకులతో అష్టోత్తరం, ఇతర ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఇదిలా ఉండగా హనుమజ్జయంతిని పురస్కరించుకొని హనుమాన్ దీక్షను స్వీకరించిన హనుమాన్ భక్తులు భద్రగిరిలోని రామయ్య సన్నిధిలో దీక్ష విరమణ చేసేందుకు ఇప్పటికే తరలివస్తున్నారు. బుధవారం సాయంత్రం నుంచి అధిక సంఖ్యలో హనుమాన్ భక్తులు రామయ్య, అంజన్నలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి దీక్షలు విరమించారు.

సీతారామ ప్రాజెక్టు ద్వారా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరు, పెనుబల్లి మండలాలకు డిస్ట్రిబ్యూటరీ కెనాల్-1 రానున్నది. ఈ కెనాల్ నిర్మాణానికి గాను ప్రభుత్వం రూ.90కోట్ల నిధులు కేటాయించింది. చంద్రుగొండ మండలం ఎర్రగుంట గ్రామంలో సీతారామ ప్రాజెక్టు కెనాల్‌పై 74.71 కిమీ వద్ద 0 కిమీ నుంచి 24కిమీ వరకు డీసీ కాల్వ విస్తరించనున్నది. ఇప్పటికే కాల్వ నిర్మాణ పనులకు గాను భూసేకరణ కోసం కల్లూరు, పెనుబల్లి మండలాల్లోని 20గ్రామాలకు సంబంధించి గ్రామసభల ప్రక్రియను సీతారామ ప్రాజెక్టు, నీటిపారుదలశాఖ అధికారులు పూర్తి చేశారు.



సీతారామ పంప్‌హౌజ్

'సీతారామ'తో

కొత్త ఆయకట్టు

రూ.90కోట్ల అంచనాతో డీసీ కెనాల్ నిర్మాణం

- కల్లూరు, పెనుబల్లి మండలాల్లో కొత్తగా సాగులోకి 12,459 ఎకరాలు
- భూ సేకరణపై గ్రామ సభల ప్రక్రియ పూర్తి
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు
- భూ సేకరణపై త్వరలోనే సర్వే
- ఫలిస్తున్న మంత్రి తుమ్మల కృషి

కల్లూరు, మే 21 (ఆంధ్రజ్యోతి): కల్లూరు, పెనుబల్లి మండలాల పరిధిలో ఈ కాల్వ నిర్మాణానికి 824 ఎకరాల భూమి సేకరించనున్నారు. ఈ కాల్వ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.90 కోట్ల నిధులు కేటాయించనున్నట్టు సీతారామ ప్రాజెక్టు నీటి పారుదల శాఖ డీఈ వెంకటేశ్వరరావు బుధవారం 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. ఇక కాల్వ నిర్మాణానికి భూసేకరణలో తమ భూములను ఇచ్చేందుకు రెండు మండలాల పరిధిలోని గ్రామాల్లోని రైతులు ఉత్సాహంగా ముందుకు వచ్చారు. గ్రామ సభల ప్రక్రియ పూర్తికావటంతో త్వరలో కాల్వ నిర్మాణానికి సర్వే కూడా రెవెన్యూ శాఖ పరంగా ప్రారంభించనున్నట్టు తెలిసింది. 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు



బత్తులపల్లిలో 'సీతారామ' డీసీ కెనాల్ నిర్మాణం మ్యాప్

గాను ప్రభుత్వ మార్కెట్ ధర కంటే అదనంగా రెండున్నర రెట్లు పరిహారం అందిస్తుందని సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ ఇంజనీరింగ్ అధికారి తెలిపారు. సాగర్ ఎడమకాల్వ ద్వారా సాగునీరు అందని గ్రామాల్లో గల భూములను గుర్తించి కొత్తగా సాగులో వచ్చేలా సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగు నీరు అందించనుండటంతో కల్లూరు, పెనుబల్లి మండలాల్లో కొత్తగా ఆయకట్టు సస్యశామలం కానున్నది. భూసేకరణపై గ్రామసభలు పూర్తయినందున నీటిపారుదలశాఖ అధికారులు ఈ నివేదికను ప్రభుత్వానికి పంపగానే కాల్వ నిర్మాణానికి నిధులు విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిసింది.

కల్లూరు, పెనుబల్లి మండలాల్లో 20 గ్రామాలకు మేలు..

సీతారామ ప్రాజెక్టు నుంచి డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ద్వారా భవిషత్తులో సాగునీటి రాకతో కల్లూరు, పెనుబల్లి మండలాల పరిధిలో 20 గ్రామాల రైతులకు మేలు జరగనున్నది. కల్లూరు మండలంలో కల్లూరు, బత్తులపల్లి, లక్ష్మీపురం, గోకవరం, కొర్లగూడెం, నారాయణపురం గ్రామాలు కాగా, పెనుబల్లి మండలంలో పెనుబల్లి, భవన్నపాలెం, గౌరారం, చౌడవరం, మండలపాడు, బయ్యన్నగూడెం, కారాయిగూడెం, లింగగూడెం, తుమ్మలపల్లి, తాళ్లపెంట, కుప్పెనకుంట్ల, కొండ్రుపాడు, అడవిమల్లెల గ్రామాలు విస్తరించి ఉన్నాయి. ఈ గ్రామాల్లో సాగర్ కాల్వ పరిధిలోని కొత్తగా ఆయకట్టును నీటిపారుదలశాఖ అధికారులు గుర్తించి చంద్రుగొండ మండలం ఎర్రగుంట నుంచి సీతారామ కెనాల్‌పై 74.71కిమీ నుంచి (ప్యాకేజీ 12 ఎల్ఆర్ఎం) కల్లూరు, పెనుబల్లి మండలాల గ్రామాలకు సాగునీరు అందించేలా మరో డీసీ కెనాల్ నిర్మాణం చేపట్టనున్నారు.

మంత్రి తుమ్మల చొరవ ఫలితమే..

సీతారామ ప్రాజెక్టు కాల్వ నుంచి కల్లూరు, పెనుబల్లి మండలాల గ్రామాలకు సారు నీరు అందించాలన్న సంకల్పంతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చూపిన చొరవ ఫలితంగానే ఈ డీసీ కెనాల్ నిర్మాణం జరగనుంది. నిధులు విడుదల కాగానే మరో ఏడాది సీజన్‌లోగా ఈ ప్రాంతానికి సీతారామ సాగునీరు అందే అవకాశాలు ఉన్నాయి. గతంలో సాగునీరు అందని భూముల రైతులకు ఎంతో మేలు జరగనున్నది. ఈ సందర్భంగా సీతారామ ద్వారా సాగు నీరు అందించేలా కృషి చేసిన మంత్రి తుమ్మలకు ఈ ప్రాంత రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

గిరిజన గోడు వినేదెవరు?

- 15 నెలలైనా ఊసులేని ఐటీడీఏ పాలకమండలి సమావేశం
- ఏజెన్సీ ప్రాంతాల్లో పేరుకుపోతున్న సమస్యలు
- ఇసుక ర్యాంపుల నిర్వహణలో పెరిగిపోతున్న దళారుల ప్రమేయం



2024 ఫిబ్రవరి 18న పాలక మండలి సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

భద్రాచలం, మే 21 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని గిరిజన సమస్యల పరిష్కారానికి వేదికైన ఐటీడీఏ పాలక మండలి సమావేశం ఎప్పుడు నిర్వహిస్తారనే దానిపై స్పష్టత కరువైంది. చివరిసారిగా 15 నెలల క్రితం 2024 ఫిబ్రవరి 17న ఐటీడీఏ పాలక మండలి సమావేశం నిర్వహించారు. అనంతరం మళ్లీ ఈ సమావేశం నిర్వహణపై ఎటువంటి కదలిక లేకపోవడం శోచనీయం. భద్రాచలం ఐటీడీఏ పరిధిలో రహదారులు, విద్య, వైద్యం, సాగు, తాగునీరు సమస్యల పరిష్కారం కోసం ఏజెన్సీలోని గిరిజనులు ఎదురు చూస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఐటీడీఏ పాలక మండలి సమావేశం నిర్వహించడం మరిచారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఆ సంప్రదాయం అటకెక్కించారు

వాస్తవానికి ఐటీడీఏ పాలక మండలి సమావేశం మూడు నెలలకు ఒకసారి నిర్వహించాల్సి ఉంది. కానీ కనీసం సంవత్సరానికి ఒకసారి కూడా నిర్వహించడం లేదంటే గిరిజనులపై ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఎంత చిత్తశుద్ధి ఉందో చెప్పకనే చెప్పవచ్చు. 2019 నుంచి ఇప్పటి వరకు గత ఆరేళ్లలో మూడు దఫాలు మాత్రమే ఐటీడీఏ పాలక మండలి సమావేశాలు నిర్వహించారంటేనే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. 35 నెలల తరువాత పాలక మండలి సమావేశాన్ని 2019 ఆగస్టు 13న నిర్వహించారు. కాగా 34 నెలల తరువాత 2022 జూలై 8న ఐటీడీఏ పాలక మండలి సమావేశాన్ని నిర్వహించారు. మళ్లీ 19 నెలల తరువాత 2024 ఫిబ్రవరి 18న ఐటీడీఏ పాలక మండలి సమావేశాన్ని నిర్వహించారు. నాటి నుంచి 15 నెలలు దాటినా ఇంకా పాలక మండలి సమావేశాన్ని నిర్వహించకపోవడం పట్ల గిరిజన సంఘాల నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో భద్రాచలం ఐటీడీఏను సందర్శించిన సమయంలో అప్పటి కేంద్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి జ్యూయల్ ఓరం ఐటీడీఏ పాలక మండలి సమావేశం మూడు నెలలకు ఒకసారి తప్పక నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ విధంగా చేస్తేనే గిరిజనుల సమస్యలు సత్వరమే పరిష్కారమయ్యేందుకు వీలుంటుందని ఆయన తెలిపారు. అయితే అధికార యంత్రాంగం మాత్రం ఇదేమీ తమకు పట్టనట్టు పాలక మండలి సమావేశం నిర్వహించడంలో తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తోందన్న ఆక్షేపణలు వినిపిస్తున్నాయి.



సమస్యలెన్నో..

భద్రాచలం ఐటీడీఏ నాలుగు జిల్లాల్లో విస్తరించి ఉంది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు జిల్లాల పరిధిలో విస్తరించి ఉంది. ప్రధానంగా (మిగతా 6వ పేజీలో)



రోహిణికి ముందే

వానల జోరు

- అల్పపీడన ప్రభావంతో చల్లబడ్డ వాతావరణం
- పదిరోజుల ముందే పలకరించనున్న రుతుపవనాలు
- వానలు కొనసాగితే ముందస్తు మెట్టసాగుకు అవకాశం
- విత్తనాలను సిద్ధం చేస్తున్న వ్యవసాయ అధికారులు

ఖమ్మం, మే21(ఆంధ్రజ్యోతిప్రతినిధి): నిన్నమొన్నటివరకు నిప్పులు కొలిమిలా మండిన వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. రుతుపవనాలు అప్పుడే వచ్చేశాయా అన్నట్లు ఈసారి రోహిణి కార్తెకు ముందే ముసురుతో కూడిన వర్షాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం ఆకాశం పూర్తిగా మబ్బులు కమ్ముకొని తొలకరి తరహాలో వర్షాలు కురిశాయి. జిల్లా కేంద్రం ఖమ్మంతో పాటు పలు మండలాల్లో భారీగా ఇతర మండలాల్లో స్వల్పంగా వర్షం కురిసింది. వాతావరణ శాఖ కూడా ఈ సారి రుతుపవనాలు వారం రోజుల ముందే వస్తాయని ప్రకటించడంతో వర్షాలు కొనసాగుతాయనే ఆలోచనేతో జిల్లా రైతులు తమ పొలాలను సాగుకు సిద్ధం చేస్తున్నారు. మరోనాలుగు రోజులు వాతావరణం ఇలాగే చల్లబడితే పత్తి విత్తనాలు నాటేందుకు దుక్కులు సిద్ధంచేసుకునే అవకాశం ఉంది. వాతావరణశాఖ ప్రకటనలతో వ్యవసాయశాఖ అధికారులు కూడా విత్తన డీలర్లలు, మండల వ్యవసాయ అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. వానాకాలం సాగుకు అవసరమైన విత్తనాలను ఉమ్మడి జిల్లా వ్యవసాయశాఖ అధికారులు సిద్ధం చేశారు.

వానాకాలం సాగు ప్రణాళిక..

ఖమ్మం జిల్లాలో వానాకాలంలో 5,80,232 ఎకరాల పంట సాగుకు వ్యవసాయశాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో వరి 3,04,869 ఎకరాలకు గాను 76,217 క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉందని వ్యవసాయశాఖ గుర్తించింది. మొక్కజొన్న 3453 ఎకరాల సాగుకు లక్ష్యం పెట్టుకున్నారు. 863క్వింటాళ్ల విత్తనాలు, అవసరం ఉంటుందని వ్యవసాయశాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. పత్తి 2,14,490 ఎకరాలు సాగయ్యే అవకాశం ఉంది. ఇందుకుగాను 4,29,381 విత్తనాలు సిద్ధం చేయబోతున్నారు. వేరుశనగ 950 ఎకరాలకుగాను 950 క్వింటాల్ల విత్తనాలు అందుబాటులో ఉంచారు. అలాగే పెసర 165 ఎకరాలు, పిల్లిపెసర 1952 ఎకరాలు, కంది 652 ఎకరాలు, మిర్చి 53442 ఎకరాల్లో సాగవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేసిప్రణాళిక సిద్ధం చేసి 53,442 (మిగతా 6వ పేజీలో)



మహిళల చేతిలో మొక్కల సంరక్షణ

- మహిళా ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం కృషి
- మేయర్ నీరజ
- ఉమెన్ ఫర్ ట్రీస్ ప్రారంభం

6

రాజీవ్‌గాంధీ దేశానికి సాంకేతిక పితామహుడు

- నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేసిన దార్శనికుడు
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- గాంధీభవన్‌లో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో నివాళులు
- ఖమ్మంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల

ఖమ్మం సంక్షేమవిభాగం, మే 21 (ఆంధ్రజ్యోతి): సాంకేతిక పరిజ్ఞానంలో ప్రపంచ దేశాల కంటే భారత్ ముందుందంటే దానికి దివంగత ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ దార్శనికతే కారణమని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. నాడు ఆయన తీసుకున్న పరిపాలనా పరమైన నిర్ణయాలే నేడు దేశంలోని అధునాతన సాంకేతికతకు కారణమన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశానికి సాంకేతిక పితామహుడిగా రాజీవ్‌గాంధీ కీర్తి పొందారన్నారు. కేవలం 40 ఏళ్ల వయస్సులోనే సమర్థవంతమైన ప్రధాన మంత్రిగా బాధ్యతలు నిర్వహించారన్నారు. ఖమ్మం నగరంలోని 6వ డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ రాజీవ్‌గాంధీ చిత్రపటానికి (మిగతా 6వ పేజీలో)



గాంధీభవన్‌లో నివాళులర్పిస్తున్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఏజెన్సీలో అలజడి

- ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్లు
- భద్రాద్రి జిల్లా సరిహద్దుల్లో పోలీసు బలగాలు అప్రమత్తం
- అటవీ ప్రాంతాల్లో ముమ్మరంగా కూంబింగ్

కొత్తగూడెం, మే 21(ఆంధ్రజ్యోతి): ఛత్తీస్‌గడ్‌లో జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్లతో భద్రాద్రి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. జిల్లా సరిహద్దు ప్రాంతాలు ఉక్కిరిబిక్కిరవుతున్నాయి. ఛత్తీస్‌గడ్ నుంచి మావోయిస్టులు తెలంగాణలోకి ప్రవేశించకుండా భద్రాద్రి జిల్లా (మిగతా 6వ పేజీలో)



భద్రాద్రి జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసు భద్రతా బలగాలు



చుంచుపల్లి పోలీస్ సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ రోహిత్‌రాజు

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చుంచుపల్లి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన భద్రాద్రి ఎస్పీ

చుంచుపల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలని భద్రాద్రి ఎస్పీ రోహిత్‌రాజు పోలీస్ సిబ్బందికి సూచించారు. బుధవారం చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో పని చేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించి, అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన ఉన్న డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్‌ను సందర్శించారు. ఇప్పటివరకు జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్లలో నమోదైన సైబర్ నేరాల వివరాలను, ఆ కేసుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లాలోని పోలీస్ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం పాటిస్తూ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, సైబర్ క్రైమ్స్ ఇన్‌స్పెక్టర్ జితేందర్, ఎస్‌ఐ ఉమ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ అడ్వాన్స్ పరీక్ష కేంద్రాల వద్ద

163 సెక్షన్ అమలు

ఖమ్మం ఖానాపురంహవేలి మే 21 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ అడ్వాన్స్ పరీక్షా కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. నేటినుంచి ఈ నెల 29 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని 38 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షల సందర్భంగా ఆయా పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6:30 గంటల వరకు 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు 200ల మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదని సూచించారు. ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, మైకులు, డీజేలు, ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని తెలిపారు. పరీక్షా కేంద్రం పరిసరాల్లో జిరాక్స్, ఇంటర్‌నెట్, స్టేషనరీ షాపులు మూసివేయాలని సూచించారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండ ట్రాఫిక్ పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

ప్రజల వద్దకే ప్రభుత్వం

- చుంచుపల్లిలో పర్యటించి రెండు పంచాయతీల వీధుల్లో కలియతిరిగి...
- ప్రజా సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న టీపీసీసీ సభ్యులు

చుంచుపల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ప్రజల వద్దకే ప్రభుత్వం వస్తుందని.. ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నామని భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం చుంచుపల్లి మండలంలోని రామాంజనేయకాలనీ, వెంకటేశ్వరకాలనీ గ్రామ పంచాయతీలను పైలెట్ ప్రాజెక్ట్ ప్రాంతాలుగా నిర్ధారించాలని రాష్ట్ర ప్రభుత్వానికి వినతులు అందజేయగా.. పరిశీలించేందుకు కలెక్టర్ ఈ ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. వీధుల్లో కలియ తిరిగి స్వయంగా పరిశీలించారు. అక్కడి ప్రజలతో మమేకమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సుమారు ఐదు గంటల పాటు కాలినడకన రెండు గ్రామాల్లో ప్రధాన వీధుల్లో నడిచి రోడ్లను, ఆగిపోయి ఉన్న అభివృద్ధి పనులను, అంగన్‌వాడీ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలను కాపాడాలని స్థానికులు కలెక్టర్‌ను వేడుకున్నారు. తాగునీరు సరఫరాలో తీవ్ర అంతరాయం కలుగుతుందని, వీధి దీపాలు సరిగా ఉండడం లేదని, అసంపూర్తిగా ఉన్న రోడ్ల నిర్మాణాలకు, నూతన కల్వర్టులకు తక్షణమే నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని కోరారు. అదే విధంగా రుణాలు మంజూరు చేసిన వివిధ సంస్థలతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఇంట్లో సామగ్రిని, వస్తువులను రుణాలు ఇచ్చిన సంస్థ సిబ్బంది తీసుకువెళ్తూ భయాందోళనకు గురి చేస్తున్నారని, న్యాయం చేసి ఆదుకోవాలని కలెక్టర్‌ను కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని టీపీసీసీ సభ్యులు, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జెబి.శౌరీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు స్థానికులు అందజేశారు. పలు సమస్యలపై స్పందించిన కలెక్టర్ అక్కడే ఉన్న జిల్లా, మండల అధికారులు, సింగరేణి అధికారులతో మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, వారి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షంలో సైతం కలెక్టర్ పంచాయతీలో పర్యటించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కలెక్టర్ తమ పంచాయతీకి రావడం ఇదే తొలిసారి అని ఇంత వరకు ఎవరు రాలేదని తమ మనోగతాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి సంజీవరావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి హెచ్.వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ డీఈ నాగేందర్, మండల అధికారులు తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో సుభాషిని, ఏవో రాజేశ్వరీ, ఎంఈవో బాలాజీ, సీడీపీవో పద్మశ్రీ, మండల ఏఈలు వసంత, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ క్రీడాకారులకు వరం

ఇండోర్ స్టేడియం



సుజాతనగర్, మే 21 (ఆంధ్రజ్యోతి): బ్యాడ్మింటన్ క్రీడాకారులకు వరం వివిన్ ఇండోర్ స్టేడియం అని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వేపలగడ్డలో నిర్మించిన వివిన్ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియాన్ని స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా సంయుక్తంగా ప్రారంభించారు. టీపీసీసీ సభ్యుడు సీతారాములు మాట్లాడుతూ ఇండోర్ స్టేడియం బ్యాడ్మింటన్ క్రీడాకారులకు వరం అని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్టేడియం నిర్వాహకులు సీహెచ్ కృష్ణయ్య పాల్గొన్నారు.



జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా తిరంగా ర్యాలీ

అశ్వారావుపేట రూరల్/ఇల్లెందు టౌన్, మే 21(ఆంధ్రజ్యోతి): పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావటంతో దేశ సైనికులకు సంఘీభావంగా అశ్వారావుపేటలో బుధవారం రాత్రి తిరంగా ర్యాలీ నిర్వహించారు. పట్టణానికి చెందిన ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు స్థానిక రింగ్‌రోడ్ సెంటర్ నుంచి జాతీయ జెండాలను చేతబట్టి బస్టాండ్, పొట్టి శ్రీరాములు సెంటర్, గాంధీబొమ్మ సెంటర్ మీదుగా రింగ్‌రోడ్ వరకు తిరంగా ర్యాలీ జరిపారు. పాకిస్థాన్‌కు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉగ్రదాడులకు పాల్పడితే చర్యలు ఎలా ఉంటాయో ఆపరేషన్ సింధూర్ నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మెట్టా వెంకటేశ్, పాలవలస జీవనరావు, సుబ్బారావు, లక్ష్మణరావు, పుష్కర్‌కుమార్, కొండ, అప్పారావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఇల్లెందులోనూ తిరంగా ర్యాలీ..

ఉగ్రదాడులను ఖండిస్తూ ప్రభుత్వానికి మద్దతుగా బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం ఇల్లెందు పట్టణంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా జాతీయ జెండాలను చేబూని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షురాలు సుచరిత, నాయకులు సంజీవరెడ్డి, రేవళ్ల నాగరాజు, శాసనాల రామయ్య, దోమల మహేశ్వర్, బలగాని గోపీ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో టీడీపీకి పూర్వవైభవం తథ్యం

- ఎన్నికల పరిశీలకుడు వాసిరెడ్డి రామనాథం
- టీడీపీ మండల అధ్యక్షుడిగా తాతా సుధాకర్ ఎన్నిక



వాసిరెడ్డి రామనాథంను సన్మానిస్తున్న మహిళలు

కొణిజర్ల, మే 21 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ప్రజలంతా టీడీపీ వైపు చూస్తున్నారని, మళ్లీ టీడీపీకి పూర్వవైభవం వస్తుందని టీడీపీ జిల్లా నేత, వైరా నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు వాసిరెడ్డి రామనాథం తెలిపారు. బుధవారం మండలంలోని దిద్దుపూడి గ్రామంలో మండల మహాసభ జరిగింది. ఈ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ఏపీలో బలంగా పనిచేస్తుందని, ఆ పరిపాలన చూసి తెలంగాణ ప్రజలు కూడా తెలంగాణలో టీడీపీ రావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఖమ్మం జిల్లాలో టీడీపీ ఇప్పటికీ చెక్కుచెదరలేదని తెలిపారు. చంద్రబాబునాయుడితో కలిసి ఏపీ కూటమి నేతలంతా తెలంగాణలో కూడా పర్యటిస్తే వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. స్థానిక ఎన్నికల్లో ఈసారి టీడీపీ తన సత్తా చూపిస్తుందన్నారు. కడపలో జరిగే మహానాడు ప్రజలు భారీ ఎత్తున తరలాలని పిలుపునిచ్చారు.

టీడీపీ మండల అధ్యక్షుడిగా తాతా...

జరిగిన సమావేశంలో టీడీపీ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీడీపీ మండల అధ్యక్షుడిగా మళ్లీ తాతా సుధాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండలంలో టీడీపీని అంటుపెట్టుకొని పని చేయడంలో సుధాకర్ తనదైన శైలిలో పని చేస్తుండటంతో జిల్లా నాయకత్వం కూడా ఆయనను ఎన్నికచేసింది. మండల నాయకులంతా కూడా సుధాకర్‌ను ఏకగ్రీవం చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా పనిచేస్తానని తెలిపారు. కొణిజర్ల మం డలంలో టీడీపీ ఇప్పటికీ బలంగానే ఉందన్నారు. టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో చెరుకూరి చలపతిరావు, దామా శ్రీనివాసరావు, పామర్తి శ్రీను, ఎలనాటి భరత్, లక్ష్మణ్, సైదులు, వెంకటేశ్వర్లు, భాస్కర్‌రావు, శ్రీను, మీరా, మేడా కృష్ణ పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి

ఇల్లెందు టౌన్, మే 21 (ఆంధ్రజ్యోతి): జేకేఓసీ ప్రాజెక్టులో వ్యవసాయ భూములు, ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని, లేదంటే ఓసీ విస్తరణను అడ్డుకుంటామని అఖిలపక్ష నాయకులు హెచ్చరించారు. బుధవారం ఏరియా జీఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ సింగరేణి ఓసీ ప్రభావిత ప్రాంత ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తే ఓసీ పనులను సాగనివ్వమని హెచ్చరించారు. సింగరేణి క్వార్టర్లు, సొంత ఇళ్ల భూమిని రెవెన్యూకు అప్పగించాలని, తాగునీరు, పారిశుధ్యం, డ్రెయినేజీ సింగరేణే చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు అబ్దుల్ నబీ, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, గంధంపల్లి శ్రీనివాస్, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు ఎట్టి హరికృష్ణ, క్లిత్‌రోచ్, మహేష్, లాలు, ధనసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో అలజడి



(5వ పేజీ తరువాయి)

సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తమయ్యారు. సరిహద్దు అటవీ ప్రాంతాల్లో పోలీసులు, భద్రత బలగాలు, స్పెషల్ పార్టీ పోలీసులు ముమ్మరంగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. చర్ల, దుమ్ముగూడెం, వాజేడు, వెంకటాపురం, ములుగు, పినపాక, కరకగూడెం తదితర సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు నిఘా పెంచారు. ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ అడవుల్లో బుధవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 27మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ కాల్పుల్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు కూడా మృతి చెందారు. ఈ భారీ ఎన్‌కౌంటర్ జరిగిన నేపథ్యంలో భద్రాద్రి జిల్లాకు చెందిన పోలీసులు అప్రమత్తమయ్యారు. మరోవైపు భద్రాద్రి జిల్లా పోలీసులు మావోయిస్టు క్యాడర్ లొంగిపోవాలని పిలుపునిచ్చారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయాన్ని అందచేస్తామని హామీ ఇస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు సుమారు 265మంది మావోయిస్టు దళ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల సమక్షంలో లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్‌లో వరుసగా ఎన్‌కౌంటర్లు జరుగుతుండడంతో మావోయిస్టు పార్టీ క్యాడర్ అతలాకుతలమై లొంగిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

రాజీవ్‌గాంధీ దేశానికి సాంకేతిక పితామహుడు



గాంధీచౌక్‌లోని రాజీవ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

(5వ పేజీ తరువాయి)

పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మేయర్ ప్రారంభించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్‌చౌదరి, కార్పొరేటర్లుతో కలిసి రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

గాంధీచౌక్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద 46, 47డివిజన్ల కార్పొరేటర్లు కన్నం వైష్ణవిప్రసన్న, గజ్జెల లక్ష్మీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఆర్టీఏ సభ్యులు గజ్జల వెంకన్న, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జీ, షేక్ జానీ పాల్గొన్నారు.

వంతెన పూర్తయ్యే దెన్నడో?

- జల్లేరువాగుపై నత్తనడకన బ్రిడ్జీ పనులు
- త్వరగా పనులు పూర్తి చేసి, కష్టాలు తీర్చాలని గ్రామస్థుల వేడుకోలు



నత్తనడకన కొనసాగుతున్న బ్రిడ్జీ పనులు

ఆళ్లపల్లి, మే 21(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది కూడా మర్కోడు- చంద్రాపురం మధ్య జల్లేరు వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జీ పనులు ఇప్పుడప్పుడే అయ్యేల కనిపించడం లేదు. పొంగుతున్న జల్లేరు వాగుపై గిరిజనులు, గర్భిణులు, వికలాంగులు వాగులు దాటలేక అనేక ఇబ్బందులు పడటంతో 2023లో డీఎంఎఫ్‌టీ ద్వారా జల్లేరుపై బ్రిడ్జీ నిర్మాణానికి ప్రభుత్వం రూ.4.60 కోట్లు నిధులు కేటాయించగా అప్పటి ఎమ్మెల్యే రేగా కాంతారావు శంకుస్థాపన చేశారు. కాగా ఆయా పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ అదే ఏడాది జూన్-జులైలో పిల్లర్లను పూర్తి చేశారు. అధికారుల పరివేక్షణ కొరవడినా..? పనుల్లో నాణ్యత లోపించినా..?బ్రిడ్జీ నిర్మాణం ఎంచుకున్న ప్రదేశం సరైంది కాదో తెలియదు కాని జల్లేరు వరదకు మూడు పిల్లర్లు కూలిపోయినవి. బ్రిడ్జి పూర్తి అవ్వకపోవడంతో వర్షకాలం పొంగుతున్న వాగుపై కర్రెగూడెం, చంద్రాపురం గ్రామస్థులకు కష్టాలు తప్పలేదు.

గతేడాది కర్నెగూడెం గ్రామానికి చెందిన చంద సమయ్య, కొర్స కమలహాసన్, కొమరం నర్సింహరావులు చికిత్స పొందుతు మృతి చెందడంతో, మృతదేహాన్ని స్వగ్రామం తీసుకెళ్లేందుకు వాహనం వెళ్లలేక జట్టీలు కట్టి నానా అవస్థలు పడుతు మృతదేహాన్ని దాటించారు.

ఈ క్రమంలోనే కూలిపోయిన పిల్లర్ల స్థానాల్లో నూతన పిల్లర్లు వేసేందుకు, నాలుగు నెలల క్రితం పనులు ప్రారంభించగా, ఆయా పనులు నత్తనడకగా సాగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

ఈ ఏడాది కూడా గర్భిణులకు. వికలాంగులకు, గ్రామస్థులకు కష్టాలు తప్పేల లేవని కర్నెగూడెం, చంద్రాపురం గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ పనుల ఆలస్యంపై దృష్టిపెట్టి బ్రిడ్జీ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

కొమరం ముత్తయ్య, చంద్రాపురం గ్రామం



మూడేళ్లుగా జల్లేరుపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతున్నాయి. అధికారుల పరివేక్షణ లేదు, కూలీలే ఇంజనీర్లుగా వ్యవహరిస్తు పనులు ఇష్టారాజ్యంగా చేస్తున్నారు. నాలుగు నెలలుగా పనులు ఏ మాత్రం ముందుగా సాగలేదు కలెక్టర్ దృష్టిపెట్టి పనులు పూర్తి చేయించే విధంగా కృషి చేసి గిరిజనుల కష్టాలు తీర్చాలని కోరుకుంటున్నా.

గిరిజన గోడు వినేదెవరు?

(5వ పేజీ తరువాయి)

రహదారులు, సాగు, తాగునీటి సమస్య విద్య, వైద్యానికి సంబంధించిన సమస్యలకు పరిష్కారం చూపాల్సి ఉంది. అలాగే ఇంకా పోడు సమస్యకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించలేదనే ఆవేదన గిరిజనుల్లో వ్యక్తమవుతోంది. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఏజెన్సీలోని గిరిజనులకు అగ్రపీఠం వేయాలనే డిమాండ్ గిరిజన సంఘాల నాయకుల నుంచి వ్యక్తమవుతోంది. కాగా ఇసుక ర్యాంపుల నిర్వహణలో దళారులు, గిరిజనేతరుల పాత్ర పెరిగిపోవడం గిరిజనుల పాత్ర నామమాత్రంగా మారిందనే ఆవేదన గిరిజనుల నుంచి వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో భద్రాచలం ఐటీడీఏ పాలక మండలి సమావేశాన్ని ఇప్పటికైనా అధికారులు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని గిరిజన సంఘాల నాయకులు కోరుతున్నారు.

రోహిణికి ముందే వానల జోరు

(5వ పేజీ తరువాయి)

ప్యాకెట్ల విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వానాకాలం ప్రణాళిక కింద వ్యవసాయశాఖ సిద్ధం చేసింది. ఈ జిల్లాలో 6,31,124 ఎకరాల్లో పంటల సాగు జరగనుందని వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. వరి 1,60,956 ఎకరాల్లో సాగులక్ష్యం కాగా 41,489 క్వింటాళ్ల విత్తనాలు సిద్ధం చేస్తున్నారు. మొక్కజొన్న 86,544 ఎకరాలకుగాను 6924 క్వింటాళ్ల విత్తనాలు సిద్ధం చేస్తున్నారు. పత్తి 2,04,632ఎకరాల్లో సాగుకాగా 4,09,254 ప్యాకెట్లును సిద్ధం చేస్తున్నారు. వేరుశనగ 2,791 ఎకరాలకుగాను 1,675 క్వింటాళ్ల విత్తనాలు, మినము 857 ఎకరాలకుగాను 69క్వింటాళ్లు, పెసర 131ఎకరాలనకుగాను 10 క్వింటాళ్ల విత్తనాలు, కంది 1159 ఎకరాలకుగాను 46 క్వింటాళ్ల విత్తనాలు, మిర్చి 10,449ఎకరాలకుగాను 10క్వింటాళ్ల విత్తనాలను సిద్ధం చేస్తున్నారు. జనుము విత్తనాలు 4వేల క్వింటాళ్లు పిల్లిపెసర 80 క్వింటాళ్లు, నువ్వులు 500క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉంచారు. వర్షాలు ముందుగా పడే పరిస్థితి ఉండడంతో రైతులు విత్తనాలు ముందుగా సిద్ధం చేసుకుని వరుసగా వారంరోజుల వర్షం పడితే ముందుగానే పత్తి, పిల్లిపెసర, జనుము, మొక్కజొన్న వంటి విత్తనాలు విత్తే అవకాశం ఉంది.

లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్

ఖమ్మం లీగల్, మే 21 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా న్యాయసేవాధికార సంస్థలో డిఫెన్స్ కౌన్సిల్ ఉద్యోగాలకు బుధవారం నోటిఫికేషన్ జారీచేశారు. ఇందుకు అర్హులైన న్యాయవాదులు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.రాజగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, డిప్యూటి చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పోస్టులకు దరఖాస్తులు కోరుతున్నట్లు, దరఖాస్తులను ఈ నెల 31వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు స్పీడ్‌పోస్ట్ ద్వారా గానీ, వ్యక్తిగతంగా గానీ న్యాయసేవాధికార సంస్థలో సమర్పించవచ్చని తెలిపారు.

ఏఈ తీరు వివాదాస్పదం

- నాడు కుమారుడికి ఉద్యోగం ఇప్పించి
- నేడు కార్పొరేటర్లతో నేరుగా ఢీ
- డిప్యూటేషన్ రద్దుకు దస్త్రం సిద్ధం!

ఖమ్మం సంక్షేమ విభాగం, మే 21(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరపాలక సంస్థలో అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఉన్న సమస్యలకు తోడుగా మరో ఇంజనీరింగ్ అధికారి వివాదస్పదంగా మారారు. వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కార్యాలయంలో వర్క్ ఇన్స్‌పెక్టర్‌కు ఉద్యోగోన్నతి కల్పించి ఇల్లెందు ఏఈగా బదిలీ చేశారు. అయితే అక్కడ అధికారులు స్థానికంగా విధులు కేటాయించ లేదు. ఖమ్మం నగర పాలక సంస్థకు డిప్యూటేషన్‌పై పంపారు. అసలే ఇంజనీరింగ్ అధికారుల కొరతతో ఉన్న విభాగానికి ఏఈ రావటంతో వెంటనే ప్రధానమైన, ముఖ్యమైన డివిజన్లు కేటాయించారు. ఉద్యోగం చేసుకోవాల్సిన ఏఈ ఏకంగా తన కుమారుడిని కేఎంసీలో ఉద్యోగం పెట్టించారు. 'ఆంధ్రజ్యోతి'లో కథనం రావటంతో ఆదే రోజు ఏఈ కుమారుడ్ని అధికారులు ఉద్యోగంలో నుంచి తొలగించారు.

తర్వాత డివిజన్‌లో కార్పొరేటర్లు సైతం సదరు ఏఈ వద్దని కోరటంతో ఏదులాపురం మున్సిపాలిటీకి అదనపు డిప్యూటేసన్‌పై పంపారు. ఒక్క రోజులోనే మళ్లీ కేఎంసీకి ఏఈగా తిరిగోచ్చా రు. కాగా ఖమ్మం నగరంలోని ఓ ప్రధానమైన డివిజన్లలో రూ.40 లక్షల పనుల పర్యవేక్షణకు డీఈతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటనకు వెళ్లిన ఏఈ పర్యటన ముగియకముందే కేఎంసీ కార్యాలయానికి చేరారు. కేఎంసీ ఈఈ కార్యాలయంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావటం లేదని కార్పొరేటర్ భర్తతో సదరు ఏఈ గొడవ పడ్డారు. ఇలా వరస సంఘటనలతో వేశారని కేఎంసీ అధికారులు ఏఈ డిప్యూటేషన్ రద్దు చేసేందుకు దస్త్రం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

మహిళల చేతిలో మొక్కల సంరక్షణ

- మహిళా ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం కృషి
- మేయర్ నీరజ
- ఉమెన్ ఫర్ ట్రీస్ ప్రారంభం



ర్యాలీలో పాల్గొన్న మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ నాగండ్ల

ఖమ్మంసంక్షేమవిభాగం,మే21(ఆంధ్రజ్యోతి): నగరంలో మొక్కల సంరక్షణ బాధ్యత ఇక నుంచి మహిళల చేతిలో ఉంటుందని మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. బుధవారం ఖమ్మం నగరంలోని ఖానాపురం ట్యాంకుబండ్‌పై ఉమెన్ ఫర్ ట్రీస్... ట్రీస్ ఫర్ ఉమెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొక్కలు నాటే ప్రాంతాలను పరిశీలించారు. ఏఏ మొక్కలు నాటుతున్నారనే విషయాలను అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. నగరం ఇప్పటికే అన్ని రంగాలతో పాటుగా గ్రీనరీలో అవార్డులను కైవసం చేసుకుందన్నారు. ఉమెన్ ఫర్‌ట్రీస్ కార్యక్రమంలో నగరంలో నాలుగు ప్రాంతాల్లో 7,500 మొక్కలను నాటుతున్నట్లు చెప్పారు. రెండేళ్ల పాటు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమృత్ మిత్రాలు మొక్కల నిర్వాహణ బాధ్యతలు నిర్వహిస్తాయని చెప్పారు. ఇప్పటికే అమృత్ మిత్రాల ద్వారా ఖమ్మంనగరంలోని 6మంచినీటి ట్యాంకుల నిర్వాహణ బాధ్యతలు అప్పగించామన్నారు. ఇప్పుడు ఉమెన్ ఫర్‌ట్రీస్.. ట్రీస్ ఫర్ ఉమెన్ కార్యక్రమంలో ఖానాపురం ట్యాంకు బండ్‌లో 8 మంది, డంపింగ్‌యార్డు 16మంది, ఫ్రీడమ్ పార్కులో 8మంది మహిళ సంఘాల సభ్యులకు ఉపాధి కల్పించామన్నారు. ఈ సందర్భంగా అమృత్ మిత్రాలకు టోపీలు, నీలిరంగు చీరలు, జూట్‌బ్యాగులు, వాటర్‌బాటిల్స్ పెన్నులు, పుస్తకాలతో కిట్ అందించారు. స్థానిక కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు,డీఎంసీ సావల సుజాత, ఏడీఎంసీ వెంకటేశ్వరరావు, ఏవో శ్రీకాంత్, ఉద్యాన అధికారి బెల్లం రాధిక, సీవోలు చిలకా ద్రౌపది, గొప్పోజు ఉపేంద్ర, బొల్లికొండ రోజా, మహాత్మగాంధీ సమైఖ్య అధ్యక్షురాలు జ్యోతి, సిబ్బంది మేకల సంధ్య, రాయల వెంకటేశ్వరరావు, ఆర్పీలు పాల్గొన్నారు.

ఆడపిల్ల ఇంటికి మణిహారం

ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

వైరా, మే21 (ఆంధ్రజ్యోతి): ఆడపిల్ల పుడితే ఇంటికి భారం కాదని, ఇంటికి మణిహారమని ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పేర్కొన్నారు. మండలంలోని రెబ్బవరం గ్రామంలో మార్చి పదోతేదీన ఆడపిల్లకు జన్మనిచ్చిన గుత్తా ఉషారాణి, సాయిప్రణీత్ దంపతులను బుధవారం మా పాప-మాఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ సన్మానించారు. ఉషారాణి, ఆమె తల్లిదండ్రులు కళావతి, రామారావులకు స్వీట్‌బాక్సు, పండ్లు, పూల అభినందన పత్రాలను కలెక్టర్ అందజేశారు. చిన్నారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. చంటిపాపను ఎత్తుకొని లాలించి మురిసిపోయారు. ఆడపిల్ల ఇంటికి మణిదీపాలని, అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా పోటీపడుతూ దూసుకువెళ్తున్నారని, ఏ రంగంలో కూడా తాము తక్కువ కాదని నిరూపిస్తున్నారని పేర్కొన్నారు. కుటుంబ వ్యవస్థలో సమాజం, అత్యాధునిక అభివృద్ధి పథంలో కొనసాగటానికి ప్రధాన భూమిక మహిళలదేనని తెలిపారు. సమాజంలో అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని సూచించారు. మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలపాలనే లక్ష్యంతో ఈకార్యక్రమాన్ని చేపట్టామని వివరించారు. జిల్లాసాంఘీక సంక్షేమడిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, జిల్లా స్త్రీశిశుసంక్షేమశాఖ అధికారి కె.రామ్‌గోపాల్‌రెడ్డి, తహసీల్దార్ కేవీ.శ్రీనివాసరావు, ఎంపీడీవో సరస్వతీ, ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ పాల్గొన్నారు.





చంటిపాపను ఎత్తుకున్న కలెక్టర్, అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులతో ముజమ్మిల్‌ఖాన్

సుభానికి ప్రత్యేక కార్టూనిస్ట్ అవార్డు



బహుమతి అందజేస్తున్న సినీ హీరో రాజేంద్రప్రసాద్

పాల్వంచటౌన్, మే21(ఆంధ్రజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణానికి చెందిన సీనియర్ కార్టూనిస్ట్ షేక్ సుభాని కార్టూన్‌కు ప్రత్యేక పురస్కారం దక్కింది. రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్టూన్ల పోటీల్లో ముక్కు ప్రాధాన్యతను వివరిస్తూ కార్టూన్ వేశారు. దీనికి ఉత్తమ పురస్కార నగదు బహుమతి లభించింది. రాజేంద్రప్రసాద్, తనికెళ్ళ భరణి అవార్డు అందజేశారు. ఈ వివరాలను బుధవారం కార్టూనిస్ట్ సుభాని వెల్లడించారు.

24న మెగాజాబ్ మేళా

పోస్టర్ ఆవిష్కరించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



మాట్లాడుతున్న రాందాస్ నాయక్

జూలూరుపాడు,మే21(ఆంధ్రజ్యోతి): ఈనెల 24న వైరాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్‌కళాశాల ఆవరణలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో బుధవారం జూలూరుపాడులోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. జాబ్‌మేళా వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. 80 ప్రైవేటు కంపెనీలు పాల్గొంటున్నాయని, 5వేలమంది యువతకులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. జూలూరుపాడు మండలం నుంచి 1200మంది జాబ్‌మేళా కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కరుణాకర్‌రెడ్డి, ఎస్సై బాదావత్ రవి, ఎంపీఓ తులసీరాం, కాంగ్రెస్ జిల్లా నాయకుడు లేళ్ల వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'సీతారామ' పెండింగ్
భూసేకరణ వేగవంతం చేయాలి

- భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి పాటిల్



మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, మే21(ఆంధ్రజ్యోతి): సీతారామ ఎత్తిపోతల పథకం కెనాల్ భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సీతారామ ఎత్తిపోతల పథకం కెనాల్ భూసేకరణపై ఇరిగేషన్, సర్వే అధికారులతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీతారామ కెనాల్ నిర్మాణానికి భూసేకరణ కోసం గ్రామసభలు నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వారం రోజుల్లోగా గ్రామసభల నిర్వహణ పూర్తి చేయాలన్నారు. కాల్వల ఏర్పాటుతో రైతులకు భూమి విలువ పెరుగుతుందని అవగాహన కల్పించాలన్నారు. సర్వేయర్లకు అవసరమైన ఆధునిక యంత్ర పరికరాలు, లాప్టాప్‌లు అందచేస్తామన్నారు. భూసర్వేలో ఆధునిక పద్ధతులను అవలంభించి వేగవంతంగా భూ సర్వే పూర్తి చేయాలని, భూసర్వేలో ఎక్కడైన సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఇరిగేషన్ అధికారులు జిల్లా వ్యాప్తంగా ఉన్న చెరువుల్లో పూడిక తీసే విధంగా ప్రణాళిక చేపట్టాలని ఆదేశించారు. చెరువులన్నింటిలో పూడిక తీయడం ద్వార నీటి నిల్వలు పెంచుకోవచ్చని ఆయన అధికారులకు సూచించారు. ఉపాధిహామీ పథకంలో కాల్వల వెంట పిల్ల కాల్వల నిర్మాణం, పరిశుభ్రత పాటించాలని అధికారులను ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అవసరమైన సాండ్‌బ్యాగులు అందుబాటులో ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు కాశయ్య, సుమ, ఇరిగేషన్ శాఖ ఎస్సీ శ్రీనివాసరెడ్డి, ఈఈలు అర్జున్‌రావు,సురేష్‌కుమార్,అశ్వారావుపేట, ఇల్లెందు ఈఈ చారి, డీఈలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

రేపు సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ ఎంపికలు

ఖమ్మంస్పోర్ట్స్, మే21(ఆంధ్రజ్యోతి): జిల్లాఅథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో అండర్- 8, 10, 12 సబ్ జూనియర్ అథ్లెటిక్స్ జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ ఎండీ షఫీక్‌అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటగా ఎంపికలను నిర్వహించతలపెట్టిన కల్లూరు మినీ స్టేడియం వేదికను ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల కారణంగా ఎస్పీ స్టేడియానికి మార్చినట్లు తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికచేసి త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ జనన ధ్రువీకరణతో స్టేడియానికి చేరుకోవాలని సూచించారు.

26న సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు

చుంచుపల్లి, మే21(ఆంధ్రజ్యోతి): ఈనెల 26న భద్రాద్రి జిల్లా స్థాయి సబ్ జూనియర్ డే అండ్ నైట్ అథ్లెటిక్స్ చాంపియన్ పోటీలు పాల్వంచ నిర్వహిస్తున్నట్లు ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రెటరీ మహిధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాల్వంచలోని శ్రీనివాస్ కాలనీ ప్రాంతంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు ఈ పోటీలు కొనసాగుతాయన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు అథ్లెటిక్ కోచ్ పి.నాగేందర్ - 9963659598 రిపోర్టు చేయాలని తెలిపారు. పూర్తివివరాలకు ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి.హనుమంతరావును 7207402792 సంప్రదించాలని కోరారు.

సాగునీటిని మళ్లించాలి

- సీతారామ ప్రాజెక్టు నీటిపై మంత్రులతో మాట్లాడతా
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

పాల్వంచరూరల్,మే21(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని సాగునీటికి కొరత లేకుండా సీతారామ ప్రాజెక్టు నీటిని మళ్లించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం మండలంలోని నాగారం, సంగం, నారాయణరావుపేట గ్రామాల్లో ఆయన పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. నాటి పాలకుల అనాలోచిత నిర్ణయాలతో గోదావరి జలాలు ఈ ప్రజలక అందకుండా పోయే పరిస్థితికి వచ్చిందన్నారు. సీతారామ ప్రాజెక్టు నీటి మళ్లింపుపై సంబంధిత మంత్రులతో మాట్లాడుతానని చెప్పారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు సాగునీటిని అందించే విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. కొత్తగూడెం నియోజకవర్గానికి అధిక సాగునీరు అందించేవిధంగా కృషి జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. పనుల నాణ్యతలో లోపాలు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలకు జవాబుదారి తనంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దార ప్రసాద్, ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, పీఆర్ డీఈ రామకృష్ణ, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, కనగాల అనేంతరాములు,వి. పూర్ణచందర్‌రావు, అడుసుమిల్లి సాయిబాబా, ఉప్పుశెట్టి రాహుల్, నాగరాజు, మాజీఎంపీటీసీ వీర మోహన్‌రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని

మద్యం సేవించి వాహనాలు నడిపిన..
10 మందికి జరిమానా

కొత్తగూడెం లీగల్, మే 21 (ఆంధ్రజ్యోతి): కొత్తగూడెం కోర్టులో పది మందికి జరిమాన విధిస్తూ స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు బుధవారం తీర్పు చెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్ఐ జి. విజయ కథనం ప్రకారం వాహనాలు నడుపుతుండగా ముగ్గుర్ని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వార పరీక్షించగా అతను మద్యం తాగినట్లు రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు అతను నేరం ఒప్పుకోగా జరిమాన విధించారు. లక్ష్మీదేవిపల్లి ఎస్‌హెచ్‌వో జి. రమణారెడ్డి కథనం ప్రకారం ముగ్గురు మద్యం తాగి వాహణం నడుపుతుండగా బ్రీత్ ఎనలైజర్ ద్వార పరీక్షించగా వారు మద్యం తాగినట్లు రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా ఆ నేరం ఒప్పుకోగా మెజిస్ట్రేట్ జరిమాన విధించగా ఆ జరిమాన చెల్లించారు. పాల్వంచ టౌన్ ఎస్‌హెచ్‌వో ఐ. జీవనరాజ్ పర్యవేక్షణలో వాహనాలను తనిఖీ చేయగా నలుగురు మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. వారికి బ్రీత్‌ఎనలైజర్ ద్వార పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ విచారించగా నేరం ఒప్పుకున్నారు. వెంటనే జరిమానాలు విధించగా జరిమానాలు చెల్లించారు.

డయాగ్నస్టిక్ సెంటర్ సీజ్



డయాగ్నస్టిక్ సెంటర్‌ను సీజ్ చేస్తున్న అధికారులు

మణుగూరు టౌన్, మే 21 (ఆంధ్రజ్యోతి): మణుగూరు పట్టణంలోని పలు డయాగ్నిస్టిక్స్ సెంటర్లను బుధవారం జిల్లా వైద్యాధికారుల బృందం ఆకస్మికంగా తనిఖీలు చేసింది. జిల్లా అదనపు వైద్యాధికారి ఆర్‌పి చైతన్య, డిప్యూటీ డీఎంవో ఎండి ఫైయాజుద్దీన్, హెల్త్ ఎడ్యూకేటర్లు, శ్రీనివాస్‌లీల, ఎండి సాధిక్‌లు ఈ తనికీల్లో పాల్గొన్నారు. పట్టణంలోని పలు కేంద్రాలను పరిశీలించిన అధికార బృందం ఎస్వీ డయాగ్నిస్టిక్స్ సెంటర్ క్లీనికల్ ఎస్టాబిష్‌మెంట్స్ చట్టాన్ని ఉల్లంఘించి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నట్లు గుర్తించి సీజ్ చేశారు. రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడం అనుమతులు లేకుండా కేంద్రాలను కొనసాగించడం, అర్హత లేని వైద్యులు సూచించిన టెస్టులను నిర్వహించడం, ఫైర్, పోల్యూషన్, బయోమెట్రిక్ వేస్ట్, ఆసుపత్రిలోని చెత్తను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వాహనం ద్వారా తరలించకపోవడంతోపాటు, అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడితే అలాంటి సెంటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కార్మికుడి మృతిపై కేసు నమోదు

ఖమ్మం ఖానాపురంహవేలి మే 21(ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటనపై ఖమ్మం మూడో పట్టణ పోలీసు స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. ఇన్‌స్పెక్టర్ మోహన్‌బాబు కథనం ప్రకారం తల్లాడ మండలం వెంకటగిరికి చెందిన వేల్పుల చిన్నప్ప (60) కుటుంబం నగరంలోని సంభానినగర్‌లో నివసిస్తున్నాడు. సెంట్రింగ్ పనిచేసే అతను రంగనాయకులగుట్ట వద్ద మే 7న నిర్మాణంలో ఉన్న భవనంపై నుంచి దిగుతూ ప్రమాదవశాత్తు జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. నాటి నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం రాత్రి మృతి చెందాడు. మృతునికి భార్య, వివాహితులైన ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

కుమార్తెను చూసేందుకు వెళుతూ..
రోడ్డు ప్రమాదంలో తల్లి మృతి



తల్లాడ, మే21(ఆంధ్రజ్యోతి): బిడ్డను చూసేందుకు బయలుదేరిన తల్లి రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఈ ఘటన బుధవారం తల్లాడ మండలం నర్సింహారావుపేట గ్రామం వద్ద జరిగింది. బైక్‌ను ఆటో ఢీకొన్న ప్రమాదంలో మధిర మండలం జాలిముడి గ్రామానికి చెందిన జీడిమెట్ల సత్యవతి(67) దుర్మరణం చెందింది.. భద్రాద్రి కొత్తగూడెంజిల్లా జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామంలో ఉంటున్న కుమార్తె రాధను చూసేందుకు తమ గ్రామానికి చెందిన జూలూరుపాడు మండలంలో మిషన్‌భగీరథ ప్రాజెక్టులో పనిచేస్తున్న సంగెపు రాంబాబు బైక్‌పై జాలముడి నుంచి సత్యవతి బయలుదేరింది. మార్గ మధ్యంలో నర్సింహారావుపేట వద్ద వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను వెనక నుంచి ఆటో ఢీకొంది. దీంతో సత్యవతి తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతిచెందింది. సత్యవతి కుమార్తె రాధ ఫిర్యాదుమేరకు తల్లాడ ఏఎస్‌ఐ జేవీయర్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

జూలూరుపాడు: మండలంలోని గుండెపుడి గ్రామ శివారులోని ఆర్‌కె పంక్షన్ హాల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రామచంద్రాపురం గ్రామానికి చెందిన పద్దెం నరసింహారావు(35) అనే యువకుడు దుర్మరణం చెందాడు. బుధవారం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మంగళవారం రాత్రి మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన నరసింహారావు, అతని స్నేహితుడు కల్తీ కార్తీక్ కలసి పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై జూలూరుపాడుకు వచ్చారు. పని ముగించుకుని రాత్రి 11 గంటల సమయంలో ఇద్దరు కలసి ఇంటికి వెళుతున్నారు. ఈ క్రమంలో గుండెపుడి గ్రామ శివారులోని ఆర్‌కె పంక్షన్ హల్ వద్ద ఒకే సారి గేదెలు అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి కిందపడింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెనక కూర్చున్న నరసింహారావు తలకు బలమైన గాయం కావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. కార్తీక్‌కు స్వల్ప గాయాలయ్యాయి. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య రోజా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై మల్లయ్య తెలిపారు.

మద్యం మత్తులో ఘర్షణ

చికిత్స పొందుతూ వివాహిత మృతి

నేలకొండపల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): పవర్‌మెక్ ప్రాజెక్ట్‌లో కూలీలుగా పని చేస్తున్న ఛత్తీస్‌గఢ్, రాయఘడ్‌లకు చెందిన కుమార్‌సిడర్, లక్ష్మీసిడర్‌లు భార్యాభర్తలు. ఆదివారం జరిగిన గొడవలో గాయపడిన లక్ష్మీసిడర్ చికిత్స పొందుతూ మృతి చెందింది. నేలకొండపల్లి ఎస్ఐ పెంటరి సంతోష్ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం పనికి సెలవు గావటంతో లేబర్ షెడ్‌లోనే ఉన్న కుమార్ సిడర్, లక్ష్మీసిడర్‌లు మద్యం తాగారు. సాయంత్రం అన్నం వండలేదనే కోపంతో కుమార్‌సిడర్ భార్య లక్ష్మీసిడర్‌తో ఆదివారం సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 9గంటల వరకు తాగిన మత్తులో భార్యతో గొడవ పడుతూ, భార్యను నెట్టివేయగా, క్రిందపడి నుదిటికి గాయమైంది. 19వ తేదీన గమనించిన కుమార్‌సిడర్ వాళ్లతో పాటు పని చేస్తూ లేబర్‌షెడ్‌లోనే ఉండే అక్షయ్‌సిడర్, అలేక్‌సిడర్‌లను తీసుకుని గాయపడిన లక్ష్మీసిడర్‌ను నేలకొండపల్లి ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స కోసం తీసుకొచ్చారు. నేలకొండపల్లిలో ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్ళారు. ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందిన అనంతరం అదేరోజు అనగా 19వ తేదీ సాయంత్రం నేలకొండపల్లిలో వారు నివాసం ఉండే పవర్‌మెక్ లేబర్‌షెడ్‌కు వచ్చారు. రాత్రి సుమారు 10గంటల సమయంలో సూపర్‌వైజర్ సురేష్ భోజనం ఇవ్వటానికి వెళ్ళి లక్ష్మీసిడర్‌ను లేపటానికి ప్రయత్నం చేయగా లేవలేదు. వెంటనే నేలకొండపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు లక్ష్మీసిడర్ మృతి చెందినట్లు చెప్పారు. ఈ విషయమై పావులూరి రమేష్ ఫిర్యాదు మేరకు నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసారు. ఎస్ఐ పెంటరి సంతోష్ కుమార్ సిడర్‌ను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతానికి గురై బాలిక మృతి

ఖమ్మం ఖానాపురంహవేలి, మే 21(ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతానికి గురై బాలిక మృతి చెందిన సంఘటన ఖమ్మం నగరం సిద్ధార్థనగర్‌లో బుధవారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ భానుప్రకాశ్ కథనం ప్రకారం కొణిజర్లకు చెందిన రాచుమళ్ల. రాజు, మేరి దంపతులు అల్లీపురం రోడ్డు సిద్దార్ధనగర్‌లోని ఓ భవనంలో కాపలాదారులుగా ఉంటున్నారు. వీరి కుమార్తె జాస్మి(11) ఆడుకుంటూ ప్రమాదవశాత్తు విద్యుత్ స్విచ్ బోర్డును తాకింది, ఈ ఘటనలో తీవ్ర విద్యుదాగాతానికి గురైన ఆమెను ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

ఇసుక తరలిస్తున్న లారీల సీజ్

పెనుబల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): ఏపీలోని రాజమండ్రి నుంచి ఖమ్మంజిల్లా పెనుబల్లి మండలం అడవిమల్లెల గ్రామానికి ఇసుక తరలిస్తున్న రెండు లారీలను బుధవారం వీఎంబంజర్ పోలీసులు పట్టుకుని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని లింగగూడెం గ్రామానికి చెందిన రసపుత్ర మధు అనే వ్యక్తి తనకున్న రెండు లారీలను రాజమండ్రికి తీసుకువెళ్లి అక్కడి నుంచి ఇసుకను అక్రమంగా తీసుకువచ్చి అడవిమల్లెలోని స్నేహా చికెన్ ఫామ్స్‌కు విక్రయిస్తుండగా వీఎంబంజర్ ఎస్ఐ కె.వెంకటేష్ దాడి చేసి పట్టుకున్నారు. రెండు ఇసుక లారీలను స్వాధీనం చేసుకొని ఐదుగురిపై కేసు నమోదు చేశారు. ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీల యజమాని రసపుత్ర మధు, లారీ డ్రైవర్లు రసపుత్ర సాయికుమార్, బొల్లెపోగు రవితోపాటు ఇసుకను విక్రయిస్తున్న భద్రాచలానికి చెందిన మోరంపూడి నాగరాజు, స్నేహా చికెన్ ఫామ్స్ ఇన్‌చార్జ్ ఆడెం సురేష్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. ఒక్కో లారీలో 30టన్నుల చొప్పున 60టన్నుల ఇసుకను తహసీల్దార్ రమేష్‌కు అప్పగించినట్లు ఎస్ఐ వివరించారు.

గంజాయి ముఠాకు రిమాండ్

ఖమ్మం సంక్షేమ విభాగం, మే 21(ఆంధ్రజ్యోతి): ఒడిస్సా రాష్ట్రం నుంచి మహరాష్ట్రలోని పూణేకు ఎండు గంజాయిని ఖమ్మం రహదారుల ద్వారా తరలిస్తున్న ముఠాను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు. గత కొంతకాలంగా పూణేకు చెందిన గంజాయి ముఠా ఉమ్మడి ఖమ్మం జిల్లా ద్వారా రవాణా చేస్తూ ఒడిస్సా నుంచి పూణేకు ఎండు గంజాయిని అక్రమంగా తరలిస్తోంది. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డు వద్ద ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వాహన తనిఖీలు చేపట్టారు. దీంతో ఓ కారులో ఇద్దరు నిందితులతో పాటుగా 21 కేజీల ఎండు గంజాయి, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఖమ్మం 1వ పట్టణ ఎక్సైజ్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేశారు. తనిఖీల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రమేశ్, శ్రీహరిరావు, రేష్మ, సిబ్బంది కరీమ్, స్వరూప, సుధీర్, వెంకట్, హరీష్, హనుమత్, విజయ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఉపేందర్ పాల్గొన్నారు.

చోరీ బంగారం కర్ణాటక పోలీసులకు అప్పగింత



కర్ణాటక పోలీసులకు బంగారాన్ని అప్పగిస్తున్న వైరా సీఐ

వైరా, మే 21 (ఆంధ్రజ్యోతి): ఒక చోరీ కేసులో వైరా సీఐ ఎన్.సాగర్ ఆధ్వర్యంలో పోలీసులు రికవరీ చేసిన బంగారాన్ని కర్ణాటక పోలీసులకు బుధవారం అప్పగించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 12న వైరాలోని లీలాసుందరయ్యనగర్ ప్రాంతంలో వెంకట్రావమ్మ అనే వృద్ధురాలిని బంధించి చోరీకి పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగలను వైరా సీఐ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. ఫిబ్రవరి 12న వైరాలో చోరీకి పాల్పడిన దొంగలు అదేనెల 22వతేదీన కర్ణాటక రాష్ట్రంలోని చల్లేకిరే పోలీస్‌స్టేషన్ పరిధిలోగల చోరీకి పాల్పడ్డారు. సీఐ సాగర్ ఆధ్వర్యంలో చోరీకి పాల్పడిన నిందితులను పట్టుకొని కోర్టుకు అప్పగించారు. అదే సమయంలో దొంగల నుంచి చోరీ చేసిన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. చల్లేకిరే ప్రాంతంలో చోరీకి సంబంధించిన బంగారాన్ని కర్ణాటకకు చెందిన ఏఎస్ఐ రవికుమార్, హెడ్‌కానిస్టేబుల్ వసంతకుమార్‌కు సీఐ సాగర్ అప్పగించారు. రూ.12లక్షల విలువైన బంగారంతోపాటు కర్ణాటకలో చోరీ చేసిన షిఫ్ట్ డిజైన్ కారును కూడా కర్ణాటక పోలీసులకు అప్పగించారు.

తారు తయారీ ప్యాక్టరీలో అగ్ని ప్రమాదం

బూర్గంపాడు, మే 21(ఆంధ్రజ్యోతి): బూర్గంపాడు మండల పరిధిలోని మోరంపల్లిబంజర గ్రామపంచాయతీ పరిదిలో గల ఓ తారు తయారీ ప్యాక్టరీలో బుధవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. తారు తయారీ ప్యాక్టరీలోని ఓ మిషన్‌లో సాంకేతిక సమస్యతో ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. సమాచారం తెలుసుకున్న భద్రాచలం అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. కాగా ప్రమాదంతో దట్టమైన పోగ కమ్ముకుని ప్రధాన రహదారిపై వెళ్లే వాహణదారులతో పాటు సమీప గ్రామస్థులు ఇబ్బంది పడ్డారు. అగ్ని మాపకశాఖ ఆదికారి శ్రీనివాస్ సంఘటన స్థలాన్ని పరిశీలించి సిబ్బందితో కలిసి మంటలను అదుపు చేశారు. సుమారు రూ.10లక్షల వరకు ఆస్తి నష్టం కలిగి ఉంటుందని 'ఆంధ్రజ్యోతి'తో తెలిపారు.



భూ పోరాటాలకు సిద్ధం కావాలి

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుగ్గవీటి సరళ

ఖమ్మంరూరల్, మే21(ఆంధ్రజ్యోతి): అమరవీరుల స్ఫూర్తితో భూ పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుగ్గవీటి సరళ పిలుపునిచ్చారు. ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని గుదిమళ్లలో పేరం రంగయ్య, సాల్వే ముత్తయ్య వర్ధంతి సభ బుధవారం జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గుదిమళ్ల గ్రామంలో అరాచక శక్తులతో హత్యగావించబడిన నాయకులు చాలమంది ఉన్నారని వారిలో వీరిద్దరు కూడా ఒకరని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నంద్రా ప్రసాద్, మండల కార్యదర్శి వర్గ సభ్యులునాగేశ్వర రావు, నాయకులు నందిగామ కృష్ణ, నాయకులు శ్రీనివాస్, నరేష్, రవీందర్ పాల్గొన్నారు.

స్వయం ఉపాధి శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం

ఖమ్మంరూరల్,మే21(ఆంధ్రజ్యోతి): వరంగల్ క్రాస్ రోడ్డులోని ఎస్‌బీఐ ఆధ్వర్యంలోని రైసెట్ కేంద్రంలో నిరుద్యోగ యువతులకు ఎంబ్రాయిడరీ, మగ్గంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ చంద్రశేఖర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 29లోపు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈ శిక్షణతోపాటు వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

ఖమ్మంరూరల్,మే21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరుశాతం పెంచాలని డీఈవో ఎస్.సత్యనారాయణ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం ఏదులాపురం ప్రభుత్వ పాఠశాలలో ఐదు రోజులాపాటు ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న వృత్యంతర శిక్షణకు డీఈవో హాజరయ్యారు. విద్యాప్రమాణాల ఆధారంగా ఉపాధ్యాయులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. విద్యార్థుల నమోదు తగ్గకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు.

ఆ మండలం నగదు రహిత లావాదేవీలకు ఎంపిక

ఖమ్మంరూరల్, మే21(ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక సంఘాలు నగదు రహిత చెల్లింపులు చేసేందుకు డీఆర్‌డీవో పీడీ సన్యాసయ్య మండలాన్ని ఎంపిక చేసినట్లు ఏపీఎం పద్మలత బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మహిళల్లో డిజిటల్ అక్షరాస్యతను ప్రోత్సహించేందుకు ఎంపిక చేశామన్నారు. రుణాల చెల్లింపులు ఇకపై యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌షిప్ యూపీఐ ద్వారా ఫోన్, గూగుల్‌పే, టీం అప్లికేషన్స్ ఉపయోగించి చెల్లించాలని తెలిపారు.

చికిత్స పొందుతూ హోంగార్డు మృతి

ఖమ్మం ఖానాపురంహవేలి, మే21(ఆంధ్రజ్యోతి): పురుగు మందు తాగి చికిత్స పొందుతూ హోంగార్డు మృతి చెందిన సంఘటన ఖమ్మం నగరంలో బుధవారం జరిగింది. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తికి చెందిన సత్తూరి. అశోక్(37) ఖమ్మం హోంగార్డుగా పనిచేస్తున్నాడు. నాలుగు రోజుల క్రితం అతను స్థానిక సారథీనగర్ వెళ్ళే మార్గంలోని వంతెన సమీపంలో పురుగు మందు తాగాడు. స్థానికులు తొలుత ఖమ్మం ఆసుపత్రిలో చేర్పించారు. బంధువులు మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. అశోక్ బలవన్మరణానికి పాల్పడిన కారణం తెలియలేదని, ఘటనపై రాత్రి వరకు ఫిర్యాదు అందలేదని ఇన్స్‌పెక్టర్ తెలిపారు.

సులభతరంగా విద్య అందించాలి



మాట్లాడుతున్న ఎంఈవో శ్రీనివాసరావు

తిరుమలాయపాలెం, మే21(ఆంధ్రజ్యోతి): సులభతరంగా విద్యను అందించాలని ఎంఈవో శ్రీనివాస్‌రావు తెలిపారు. బుధవారం స్థానిక ఎంఈవో కార్యాలయంలో ఉపాధ్యాయులకు నాలుగురోజులపాటు జరుగుతున్న వృత్యంతర శిక్షణ తరగతులను ఆయన పాల్గొని ప్రసంగించారు. బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రైవేటు పాఠశాలలకు దీటుగాప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హుస్సేన్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

వెలుగుల్లోనూ వివక్షేనా?

- ఒకే రహదారి వీధి దీపాల్లో తారతమ్యం
- చీకట్లో టీడీపీ కార్యాలయం రోడ్డు
- విద్యుత్ వెలుగుల్లో సరితా క్లినిక్ సెంటర్

ఖమ్మంసంక్షేమవిభాగం, మే21(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగర పాలక సంస్థలోని వీధిదీపాల నిర్వాహణ విభాగం తీరు విమర్శలకు తావిస్తోంది. ఖమ్మం ప్రధాన రహదారుల్లో ఈ వివక్ష నెలకొనటంపై నగర ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని టీడీపీ కార్యాలయం నుంచి సరితా క్లినిక్ వరకు ప్రధాన రహదారి ఉంది. అయితే రాత్రి సమయంలో ఈ రహదారిపై వెళ్తున్న వారికి ఖమ్మంనగరంలో ఉన్నామా లేదా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నామా అనే అనుమానం కలుగుతుంది. టీడీపీ కార్యాలయం ముందు రోడ్డు నుంచి సాక్షత్తు ఖమ్మం నగర పాలక సంస్థ వరకు సెంట్రల్ లైటింగ్ లేక పోవటం, రహదారి పక్కన ఉన్న వీధిదీపాలు సరిగా వెలగక పోవటంతో కారుచీకట్లు కమ్ముతున్నాయి. ఇదేప్రాంతంలో ప్రముఖ రెస్టారెంట్లు, వస్త్రదుకాణాలు, వ్యాపార సంస్థలతో కమర్షియల్ ప్రాంతంగా కేఎంసీకి ఆదాయం వస్తోంది. కమర్షియల్ ప్రాంతంగా గుర్తింపు ఉంది. అయినా కేఎంసీ అధికారులు ఈ ప్రాంతంలో వీధిదీపాలు ఏర్పాటుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.





చీకటితో ఉన్న టీడీపీ కార్యాలయం రోడ్డు, వెలుగులతో ఉన్న సరితా క్లినిక్ రోడ్డు

కాగా అదే రహదారిలో ఖమ్మం నగర పాలక సంస్థ నుంచి సరితా క్లినిక్ సెంటర్ వరకు మాత్రం డివైడర్లు ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఒకే ప్రధానమైన రహదారిపై వీధిదీపాల వివక్షపై ప్రజల్లో చర్చ జరుగుతోంది. కేఎంసీ కార్యాలయం ముందు ఉన్న రహదారికే విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయకపోవటంపై స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

విలీన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

57వ డివిజన్‌లో పర్యటన



స్థానిక కార్పొరేటర్ రఫీదాబేగంతో మాట్లాడుతున్న కలెక్టర్

ఖమ్మంసంక్షేమ విభాగం, మే21 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కావాల్సిన చర్యలు తీసుకుంటున్నామని ప్రజలు స్వచ్ఛందంగా పారిశుధ్య నిర్వాహణకు సహకరించాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పేర్కొన్నారు. బుధవారం 57వ డివిజన్‌లో కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. స్థానిక కార్పొరేటర్ రఫీదా భేగంతో మాట్లాడారు. డివిజన్‌లో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. డ్రైనేజీలను పరిశీలించారు.వీధిదీపాల ఏర్పాటు, పారిశుధ్య పనులు, తాగునీటి సమస్య, రోడ్ల నిర్మాణం పరిశీలించారు. వికలాంగుల కాలనీలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనాలను పరిశీలించారు. శిదిలమైన భవనాలను తొలగించి నూతన భవనాలు నిర్మాణం చేయాలని ఆదేశించారు. బస్తీదవాఖాన ఇతర సమస్యలను కార్పొరేటర్ రఫీదాభేగం వివరించారు. కాంగ్రెస్ నాయకుడు ముస్తాఫా, డీఈవో ఎస్ సత్యనారాయణ, అర్బన్ తహసిల్దారు సైదులు పాల్గొన్నారు.

కూసుమంచి సీఐకి డీజీపీ ప్రశంసలు

- మరో ఇద్దరు కానిస్టేబుళ్లకు సన్మానం
- నేలకొండపల్లి జంటహత్యల కేసు ఛేదించటంతో అభినందన

నేలకొండపల్లి, మే21(ఆంధ్రజ్యోతి):గతసంవత్సరం నేలకొండపల్లిలో జరిగిన వృద్ధ దంపతుల హత్య కేసును 12 రోజుల్లోనే ఛేదించిన కూసుమంచి సీఐటి.సంజీవ్, సహకరించిన కానిస్టేబుల్ ఎం.నాగరాజులకు డీజీపీ జితేందర్ బుధవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. ప్రశంసాపత్రాలు అందించారు. గత నవంబరు 26న నేలకొండపల్లి నుంచి కోదాడ వెళ్లే రోడ్డులో వృద్ధ దంపతులు దారుణహత్యకు గురయ్యారు.ఘటన స్థలంలో ఎటువంటి ఆధారాలు వదల్లేదు. కేసును ఛాలెంజ్‌గా తీసుకున్న నేలకొండపల్లి పోలీసులు ఖమ్మం డివిజన్‌లోని పోలీసుల సహకారంతో పూర్తిస్థాయిలో దర్యాప్తు కొనసాగించారు. నేలకొండపల్లి, కొత్తూరు గ్రామాల్లో పోలీసులు ప్రతీ ఇంటికి తిరిగి వివరాలు సేకరించారు. దాదాపు 300 మంది పాత నేరస్తులను విచారించారు. ఎటువంటి ఆధారాలు దొరకలేదు. కూసుమంచి సీఐ అత్యంత ఆధునిక సాంకేతికతను ఉపయోగించి హంతకుల కదలికలను గుర్తించారు. అందరూ ఆశలొదులుకున్న సమయంలో నేలకొండపల్లి పోలీసులు, ముఖ్యంగా సీఐ సంజీవ్ హంతకులను పట్టుకోవటంలో విజయం సాధించారు. సాంకేతికతను ఉపయోగించటంలో కానిస్టేబుల్ నాగరాజు సహకరించాడు. ఈనేపధ్యంలో సీఐ టి.సంజీవ్, కానిస్టేబుల్ నాగరాజు చేసిన సేవలకు గుర్తింపుగా డీజీపీ ప్రశంసాపత్రాలను అందజేశారు.



ప్రశంసాపత్రం అందుకుంటున్న కూసుమంచి సీఐ

ఆధునిక భారత నిర్మాత రాజీవ్‌గాంధీ

కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి

నేలకొండపల్లి, మే21(ఆంధ్రజ్యోతి): ఆధునిక భారతం నిర్మాత, అభివృద్ధి ప్రదాత, సాంకేతిక విప్లవానికి బాటలు వేసిన మాజీప్రధాని రాజీవ్‌గాంధీ ఆశయ సాధన కోసం ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్యపిలుపునిచ్చారు. బుధవారం నేలకొండపల్లిలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతిని నిర్వహించారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలేసి ఘన నివాళులర్పించారు. దేశానికి కంప్యూటర్స్‌ను పరిచయం చేసి, ఐటీ రంగంలో దేశాన్ని అభివృద్ధి చేసిన ఘనుడు రాజీవన్నారు. అంతర్జాతీయంగా దేశాన్ని గొప్ప స్థానంలో నిలబెట్టిన గొప్ప నాయకుడు రాజీవ్‌గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాయపూడి నవీన్, మామిడి వెంకన్న, ఫైసా శంకర్, దోసపాటి చంద్రశేఖర్, సేక్.సుభాన్, జంగం లక్ష్మీనారాయణ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్.ఖాజా మియా, గోపి ఉపేందర్, కైలాసపు వెంకటేశ్వర్లు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, రెడ్డిమల్ల బాబురెడ్డి పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీను పూలమాలలులేసినివాళులర్పించారు దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నల్లబెల్లి లింగన్న, గడ్డికొప్పులరాజు, రామసహాయంఅరవిందరెడ్డి, సుదర్శన్, ఉపేందర్ పాల్గొన్నారు.



రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

స్వేచ్ఛా మండల సమాఖ్య కమిటీ నియామకం

- అధ్యక్షురాలిగా ఉపేంద్రమ్మ కార్యదర్శిగా చిట్టి

రఘునాథపాలెం, మే21 (ఆంధ్రజ్యోతి): రఘునాథపాలెం మండలం నూతన సమాఖ్య ఎన్నుకున్నారు. సెర్ప్ డీపీఎం హరికృష్ణ ఆధ్వర్యంలో రఘునాథపాలెం కార్యాలయంలో బుధవారం సమైఖ్య ఎన్నికలు నిర్వహించారు. మండల అధ్యక్షురాలిగా ఎస్.ఉపేంద్రమ్మ, కార్యదర్శిగా ఎల్ చిట్టి, కోశాధికారిగా టీ.శారదలను కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డీపీఎం హరికృష్ణ మాట్లాడుతూ గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధికి నూతన సమైఖ్య కృషి చేయాలన్నారు.ఈకార్యక్రమంలో ఏపీఎం వీ.సుబ్బారావు, సీసీలు జ్యోతి, భిక్షమయ్య,వెంకటేశ్వరరావు,రాజేశ్వరి పాల్గొన్నారు.



మండల నూతన సమైఖ్య సభ్యులతో అధికారులు

పలు కుటుంబాలకు పరామర్శ



లక్ష్మీతాయారమ్మకు నివాళులర్పిస్తున్న విజయ్‌బాబు

సత్తుపల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): సత్తుపల్లి మండలంలో పలు కుటుంబాలను టీజీ ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు బుధవారం పరామర్శించారు. బేతుపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శివా వేణు మాతృమూర్తి లక్ష్మీ తాయారమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె చిత్రపటానికి విజయబాబు పూల మాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను కలసి సానుభూతి తెలిపారు. సదాశివునిపాలెంలో ఆళ్ల మురారి మృతి చెందగా ఆయ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

డిప్యూటీ సీఎం సతీమణి ప్రత్యేక పూజలు

ఏన్కూరు, మే21(ఆంధ్రజ్యోతి): డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని బుధవారం మండలంలోని గార్లఒడ్డు శ్రీలక్ష్మీనరసింహస్వామి, నాచారం వెంకటేశ్వరస్వామి దేవాలయాలను సందర్శించారు. ముందుగా వీరభద్రస్వామి, పద్మావతి అమ్మవారు, అద్భుత వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణనరేంద్రకుమార్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీచైర్మన్ భూక్యాలాలునాయక్, మండలనాయకులు మేడా ధర్మారావు, లచ్చిరాంనాయక్, వీరునాయక్, నల్లమల శివకుమార్, దశపతి భువనేశ్వరరాజు, గిద్దగిరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణం ప్రారంభం

బోనకల్: మండలంలోని జానకీపురం గ్రామంలో బుధవారం చేబ్రోలు అగ్రో ఏజెన్సీస్ పేరుతో ఉన్న ఎరువుల దుకాణాన్ని డిప్యూటీ సీఎం సతీమణీ మల్లు నందిని ప్రారంభించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, రమ దంపతుల ఆహ్వానం మేరకు ఆమె హాజరయ్యారు. గ్రామంలో పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. రైతులకు ఎరువులు, పురుగు మందులు సరసమైన ధరలకు అందించాలని కోరారు. ఎరువులు, పురుగు మందుల వినియోగంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు పైడిపల్లి కిషోర్‌కుమార్, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గాలి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



నాచారం ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మల్లు నందిని

భూ సర్వేను పరిశీలించిన కలెక్టర్



సర్వే గురించి వివరిస్తున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఎర్రుపాలెం, మే21(ఆంధ్రజ్యోతి): మండలంలోని మొలుగుమాడు గ్రామంలో నిర్వహిస్తున్న భూ సర్వేను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ బుధవారం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భూ భారతి చట్టం 2025 మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టిన భూ సర్వేలో మొలుగుమాడు గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన విషయం విదితమే. దీనిలో భాగంగా నిర్వహిస్తున్న భూసర్వేను కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తనిఖీచేశారు. ఈ సందర్భంగా భూసర్వే పై మ్యాప్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. భూసర్వే నిర్వహించే పద్ధతిని రైతులకు వివరించారు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో సరిహద్దు సర్వే ముగిసిన వెంటనే మొదటి విడతగా వ్యవసాయ భూములను సర్వే చేస్తారని, రైతులు తమ భూమి హద్దులను చూపిస్తే వాస్తవిక భూమిని సరిచూసి రికార్డుల్లో పొందుపరుస్తారని తెలిపారు. ప్రతిభూమికి సర్వే మ్యాపుకూడా ఉంటుంని త్వరలో అధికారికంగా ఉపముఖ్యమంత్రి రెవెనర్యూశాఖ మంత్రి చేతులుమీదుగా అధికారికంగా భూ సర్వేను ప్రారంభిస్తారన్నారు. భూసర్వేకు రైతులందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డు ఏడీ శ్రీనివాసులు, తహసీల్దార్ ఉషాశారద, ఆర్ఐ రవికుమార్, మండలసర్వేయర్ రాజశేఖర్, రెవెన్యూశాఖ నిపుణుడు గంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అటవీ అధికారుల దాడులను ఆపాలి

వ్య.కా.సం రాష్ట్ర కమిటీ సభ్యుడు జాజిరి

పెనుబల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): దళిత, బీసీ వర్గాలు గత 25సంవత్సరాల నుంచి పోడు సాగుచేసుకుంటున్నారని, వారిపై అటవీశాఖ అధికారుల దాడులను తక్షణమే నిలిపివేయాలని వ్య.కా.సం రాష్ట్ర కమిటీ సభ్యుడు జాజిరి శ్రీనివాసరావు కోరారు. స్థానిక చలమాల సూర్యనారాయణ భవన్‌లో బుధవారం జరిగిన జనరల్‌బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అటవీశాఖ అధికారులు పోడుసాగుదారులపై దాడులు చేస్తున్నారని వాటిని తక్షణమే నిలిపివేయాలని, వారికి రక్షణ తాము నిలబడతామన్నా రు. ఉపాధి హామీ కార్మికులకు రోజుకు రూ.600కూలీ ఇవ్వాలని, 150 రోజులు పనిదినాలు కల్పించాలని, పోడుసాగుదారులైన గిరిజనులకు కరెంట్‌మోటర్ల సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరుగ్యారెంటీలను ప్రభుత్వం అమలుచేయాలని, అర్హులైన పేదలందరికి ఇండ్లు మంజూరు చేయాలని రాజీవ్ యువవికాసం రుణాలను అర్హులైన నిరుద్యోగులకు ఇవ్వాలని కోరారు. సమావేశంలో సీటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చలమాల విఠల్‌రావు, వ్య.కా.సం మండల కార్యదర్శి చమటా విశ్వనాథం, నాయకులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థల పరిశీలన

కల్లూరు, మే21 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి గాను అవసరమైన స్థలాన్ని బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ పాఠశాలకు గాను ప్రభుత్వం రూ. 200 కోట్లు మంజూరు చేయనున్నది. కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేంద్రగౌడ్ పర్యవేక్షణలో చెన్నూరు గ్రామ సమీపాన గల ప్రభుత్వ భూమి 22 ఎకరాలు సేకరించారు. దీంతో ఈ పాఠశాల గాను అవసరమైన విధంగా సీసీ రహదారికి, తాగునీటి తదితర వసతి సౌకర్యాల కల్పనకై కావాల్సిన భూమిని ఇచ్చేందుకు రైతులు కూడ ముందుకు వచ్చారు. ప్రభుత్వం నుంచి ఈ పాఠశాల భవనాలకు నిధులు కేటాయించగానే త్వరలో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టే అవకాశాలు ఉన్నాయని తెలిసింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బాగం నీరజదేవి తహసిల్దార్ పి సాంబశివుడు, కాంగ్రెస్, టీడీపీ నాయకులు మోహన్‌రావు, అన్నమరాజు, గోపాలరావు, కేవీ, జమలయ్య తదితరులు పాల్గొన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న మట్టా దయానంద్

తీగలబంజర మాజీ సర్పంచ్ మృతి



కొణిజర్ల,మే21(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తీగలబంజర గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొలిపాక కమలమ్మ(70) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మృతురాలికి కుమారుడు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డే నారాయణరావు, రాంపుడి రోశయ్య, గన్ను మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు పోట్ల శ్రీను, మాజీ జడ్పీటీసీ పోట్ల కవిత కమలమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆమె మృతి పట్ల పలువురు నివాళులు అర్పించారు. ఆమె మరణం తీరని లోటని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

బొడ్రాయికి కిరీటం, నేత్రాల వితరణ

వేంసూరు, మే 21 (ఆంధ్రజ్యోతి): వేంసూరు గ్రామానికి చెందిన అల్వాల శ్రీధర్ దంపతులు బుధవారం బొడ్రాయికి పంచలోహాలతో తయారుచేసిన కిరీటం, నేత్రాలను వితరణ చేశారు. కార్యక్రమంలో అల్వాల శ్రీనివాసరావు, కుటుంబసభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తల్లిలాంటి భూమిని కాపాడుకోవాలి: ఎమ్మెల్యే రాగమయి

తల్లాడ, మే21 (ఆంధ్రజ్యోతి): తల్లిలాంటి భూమిని కాపాడుకోవాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి తెలిపారు బుధవారం మండలంలోని గంగదేవిపాడు సొసైటీ కార్యాలయంలో రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సదర్భంగా సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భూసారాన్ని పరిరక్షించడం ద్వారా పంటల అధిక దిగుబడుల సాధించవచ్చని తెలిపారు. వరి కొయ్యలు పత్తి, మిర్చి కట్టెను తగులబెట్టడం వల్ల భూమిలోని పోషాలకు నశించి భూసారం క్షీణిస్తుందన్నారు. రైతుల అవసరాల మేరకు పచ్చిరొట్ట విత్తనాలు, ఎరువుల సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన విధంగా ఆధునిక పద్ధతుల్లో సాగుచేయాలని తెలిపారు. శాస్త్రవేత్తల సూచనలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ, తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీడీవో సురేష్‌బాబు, ఏవో ఎండీ తాజుద్దీన్, ఎస్ఐ బి. కొండలరావు సొసైటీ మాజీచైర్మన్లు దగ్గుల రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.



మెగా జాబ్ మేళాపై కమిషనర్ సమీక్ష

వైరా, మే 21 (ఆంధ్రజ్యోతి): ఈనెల 24న వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాను విజయవంతం చేసేందుకుగానూ తీసుకోవాల్సిన చర్యల గురించి బుధవారం మునిసిపల్ సిబ్బందితో కమిషనర్ చింతా వేణు సమీక్షించారు. ఈ మెగా జాబ్‌మేళా గురించి మునిసిపాలిటీ పరిధిలో ఇంటింటికి ప్రచారం చేసి నిరుద్యోగులకు అవగాహన కల్పించాలని, వార్డు అధికారులు, బిల్‌కలెక్టర్లు, ఆర్పీలు, సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ఆధ్వర్యంలో 80కంపెనీలతో ఐదువేలకుపైగా ఉద్యోగాలను కల్పించటమే లక్ష్యంగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు.

నాణ్యమైన వరివంగడాలనే ఎంచుకోవాలి



జీలుగులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి

వేంసూరు, మే 21 (ఆంధ్రజ్యోతి): నాణ్యమైన వరివంగడాలనే రైతులు ఎంచుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి సూచించారు. మండలంలోని లచ్చన్నగూడెం, పల్లెవాడ సొసైటీల పరిధిలోని రైతులకు మర్లపాడు సొసైటీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే పచ్చిరొట్ట విత్తనాలనైన జీలుగులను పంపిణీ చేశారు. మిల్లర్లు తరుగు పేరుతో ధాన్యంలో కోత పెడుతున్నందున రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంచుకొని విత్తుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో రామ్మోహన్‌రావు, సొసైటీ సీఈవోలు గోపి, పెంకి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కాసర చంద్రశేఖర్‌రెడ్డి, వెల్ది జగన్మోహన్‌రావు, సోమిరెడ్డి, రాఘవరెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

జీలుగు విత్తనాల పంపిణీ

సత్తుపల్లి: సత్తుపల్లి పట్టణంలో బుధవారం రైతులకు జీలుగు విత్తనాలను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖాధికారి వై.శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనుమతి కలిగిన డీలర్ల వద్దే కొనుగోలు చేయాలి

చింతకాని, మే 21(ఆంధ్రజ్యోతి): లైసెన్స్‌డ్ డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని ఏవో సోములపల్లి మానస రైతులకు సూచించారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆమె రైతులతో మాట్లాడారు. రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని, విత్తన కొనుగోలు రసీదును తప్పక తీసుకోవాలన్నారు. ఇతర రాష్ట్రాల్లో విత్తనాలు కొనుగోలు చేయొద్దన్నారు. గ్రామాల్లో ఇతరులు విత్తనాలు విక్రయిస్తే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.

నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచండి

ఎర్రుపాలెం, మే 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మీనవోలు గ్రామంలోగల రైతువేదికలో విత్తన ఇన్‌పుట్ డీలర్లతో వ్యవసాసహాయ సంచాలకుడు స్వర్ణ విజయచంద్ర బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం మొదలువుతున్న నేపథ్యంలో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు అమ్మితే పీడీయాక్టు నమోదుచేస్తామన్నారు. రైతులకు విత్తనాలు అమ్మేక్రమంలో రశీదులు ఇవ్వాలని, రవీదులు లేకుండా ఎటువంటి లావాదేవీలు చేయవద్దని తెలిపారు. కార్యక్రమంలో ఏవో బి.సాయిశివ, ఇన్‌పుట్ డీలర్లు పాల్గొన్నారు

బొడ్రాయికి కిరీటం, నేత్రాల వితరణ

వేంసూరు, మే 21 (ఆంధ్రజ్యోతి): వేంసూరు గ్రామానికి చెందిన అల్వాల శ్రీధర్ దంపతులు బుధవారం బొడ్రాయికి పంచలోహాలతో తయారుచేసిన కిరీటం, నేత్రాలను వితరణ చేశారు. కార్యక్రమంలో అల్వాల శ్రీనివాసరావు, కుటుంబసభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ సంఘం కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గం

వైరా, మే 21 (ఆంధ్రజ్యోతి): వైరా నాయీబ్రాహ్మణ సేవసంఘం సమావేశం జిల్లా కన్వీనర్ నంద్యాల నర్సింహారావు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. వైరా మునిసిపాలిటీ పరిధిలో నాయీబ్రాహ్మణసంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుదురుపాక వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా గజ్జల రామకృష్ణ, కార్యదర్శిగా ఉబ్బనపల్లి నాగరాజు, కోశాధికారిగా గజ్జల నర్సింహారావు, జాయింట్ సెక్రటరీగా రాచమళ్ల శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శులుగా కుదురుపాక వెంకన్న, రాచమళ్ల వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షుడిగా కుదురుపాక కోటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా కుదురుపాక నాగరాజు, మంచికంటి వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారుడిగా దేవరకొండ కృష్ణ ఎన్నికయ్యారు.

అటవీ అధికారుల దాడులను ఆపాలి

వ్య.కా.సం రాష్ట్ర కమిటీ సభ్యుడు జాజిరి

పెనుబల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): దళిత, బీసీ వర్గాలు గత 25సంవత్సరాల నుంచి పోడు సాగుచేసుకుంటున్నారని, వారిపై అటవీశాఖ అధికారుల దాడులను తక్షణమే నిలిపివేయాలని వ్య.కా.సం రాష్ట్ర కమిటీ సభ్యుడు జాజిరి శ్రీనివాసరావు కోరారు. స్థానిక చలమాల సూర్యనారాయణ భవన్‌లో బుధవారం జరిగిన జనరల్‌బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అటవీశాఖ అధికారులు పోడుసాగుదారులపై దాడులు చేస్తున్నారని వాటిని తక్షణమే నిలిపివేయాలని, వారికి రక్షణ తాము నిలబడతామన్నారు. ఉపాధి హామీ కార్మికులకు రోజుకు రూ.600కూలీ ఇవ్వాలని, 150 రోజులు పనిదినాలు కల్పించాలని, పోడుసాగుదారులైన గిరిజనులకు కరెంట్‌మోటర్ల సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరుగ్యారెంటీలను ప్రభుత్వం అమలుచేయాలని, అర్హులైన పేదలందరికి ఇండ్లు మంజూరు చేయాలని రాజీవ్ యువవికాసం రుణాలను అర్హులైన నిరుద్యోగులకు ఇవ్వాలని కోరారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చలమాల విఠల్‌రావు, వ్య.కా.సం మండల కార్యదర్శి చమటా విశ్వనాథం, నాయకులు గాయం తిరుపతిరావు, తడికమళ్ల చిరంజీవి, కుంజా రాములు, నేలమ్మ, విజయకుమారి, చిలకా రమణ, పద్మావతి, రమాదేవి, పోతిని బుచ్చయ్య, చిలకా రామచంద్రుడు, గడ్డం శ్రీను, రవీంద్ర పాల్గొన్నారు.

'ఉపాధి'ని సమర్థవంతంగా అమలు చేయాలి

బోనకల్, మే 21 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా నాయకుడు బంధం శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండలంలోని చిన్నబీరవల్లి, పెద్ద బీరవల్లి, నారాయణపురం గ్రామాల్లో బుధవారం ఉపాధి కూలీలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకంలో పనుల కల్పన తగ్గించిందని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశాల్లో పూర్తిస్థాయి సౌకర్యాలను కల్పించడంతో పాటు పని చేసిన కూలీలకు సకాలంలో వేతనాలు అందించాలని కోరారు. పని ప్రదేశాలలో కూలీలకు అవసరమైన సౌకర్యాల కల్పనలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు కొండ నాగేశ్వరరావు, కొమ్మినేని పురుషోత్తం, ఉప్పర శ్రీను, ముత్తయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

హనుమజ్జయంతికి ముస్తాబైన ఆలయాలు

ఆలయాల్లో అభిషేకాలకు ప్రత్యేక ఏర్పాట్లు

సత్తుపల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): హనుమాన్ జయంతిని పురస్కరించుకొని సత్తుపల్లి పట్టణం వేంసూరు రోడ్డులోని కోదండ సీతారామ లక్ష్మణ సమేత మెట్టాంజనేయ స్వామి వారి ఆలయం ముస్తాబయింది. గురువారం స్వామి వారిని భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. వేంసూరు రోడ్డులోని ఆలయంలో ఆలయ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. బుధవారం ఉదయం అయిదు గంటలకు ఆలయంలో రామ మహా యజ్ఞం వేద పండితులు నిర్వహించనున్నారు. ఆరు గంటలకు సాయంత్రం వరకూ అఖండ శ్రీరామ నామ సంకీర్తన, బుధవారం ఉదయం 8గంటలకు శ్రీ రామకోటి స్థూపం ప్రారంభించనున్నారు. 8.30గంటలకు మెట్టాంజనేయ స్వామికి లక్ష తమలపాకులు, సింధూర పూజ నిర్వహించి పుష్పార్చన చేయనున్నారు. 11 గంటల నుంచి మహా అన్నప్రసాదం అందించేందుకు ఏర్పాట్లు చేసారు. భక్తుల సౌకర్యార్థం ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత బస్సులు ఏర్పాటు చేసినట్లు బాధ్యులు తెలిపారు.

కారేపల్లిలో..

కారేపల్లి: మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, ఆకుపూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ తురక నారాయణ బుదవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు ముందుగా స్వామివారికి అభిషేకాలు అనంతరం ఆకుపూజ నిర్వహించడం జరుగుతుందన్నారు. పూజలో పాల్గొనేవారు తమ వెంట ఆవుపాలు, కొబ్బరికాయలు, పెరుగు, తమలపాకులకట్ట, పూవ్వులు, పులిహారతోపాటు కొత్తవస్త్రాలు తీసుకొనిరావాలన్నారు.

తల్లాడలో..

తల్లాడ: హనుమాన్ జయంతి వేడుకలకు తల్లాడ మండలం అంజనాపురంలో అంజనేయస్వామిదేవాలయంలో విస్తృత ఏర్పాట్లు చేశారు గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా అంజనేయస్వామి దేవాలయాన్ని ముస్తాబు చేశారు. గురువారం ఉదయం మండలంలోని నారాయణపురంగ్రామంలోని కోదండరామాలయం నుంచి అంజనాపురం ఆంజనేయస్వామి దేవాలయం వరకు సుమారు ఆరుకిలోమీటర్లు మేరకు వేలాదిమంది భక్తులు పాదయాత్ర ద్వారా శోభాయాత్రలో పాల్గొంటారు ఈ సందర్భంగా అంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించనున్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.



సత్తుపల్లి మెట్టాంజనేయ స్వామి ఆలయం

పలు చోట్ల రాజీవ్ గాంధీకి నివాళులు



వేంసూరులో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి



మధిరలో నివాళులర్పిస్తున్న మల్లు నందిని



వైరాలో నిర్వహించిన కార్యక్రమం

వేంసూరు, మే 21 (ఆంధ్రజ్యోతి): దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని బుధవారం వేంసూరు మండలం మర్లపాడు గ్రామంలో నిర్వహించారు. స్థానిక రాజీవ్‌గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాసర చంద్రశేఖర్‌రెడ్డి, వెల్ది జగన్మోహన్‌రావు, పుచ్చకాయల సోమిరెడ్డి, రాఘవరెడ్డి, ఎర్రా సత్యనారాయణ, బొమ్మనబోయిన వెంకటేశ్వరరావు, నాయుడు బాహుజీ, బుచ్చాలు పాల్గొన్నారు.

వైరాలో..

వైరా: వైరాలో బుధవారం రాజీవ్‌గాంధీ వర్ధంతిని నిర్వహించారు. రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, మునిసిపల్ మాజీ ఛైర్మన్ సూతకాని జైపాల్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, నాయకులు దొడ్డా పుల్లయ్య, బోళ్ల గంగారావు, పాలేటి నర్సింహారావు, పమ్మి అశోక్, పణితి శ్రీను, పల్లపు కొండలు, శీలం చంద్రశేఖర్‌రెడ్డి, అన్వర్ పాల్గొన్నారు.

సాంకేతికతను పరిచయం చేసిన మహనీయుడు

మధిరటౌన్: దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది దివంగత ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ అని అమ్మ ఫౌండేషన్ ఛైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి సతీమణి మల్లు నందిని అన్నారు. మంగళవారం మధిరలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన రాజీవ్ గాంధీ వర్ధంతిలో ఆమె పాల్గొని మాట్లాడుతు దేశంలో కంప్యూటర్ల వినియోగంతో పాటు టెలికం సేవల విస్తరణ కోసం రాజీవ్ గాంధీ విశేషంగా కృషి చేసారని అన్నారు. భవిష్యత్ అంతా టెక్నాలజీదేనని 30 ఏళ్ల క్రితమే రాజీవ్ గుర్తించారని అన్నారు. నేటి యువత రాజీవ్ గాంధీని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిరియాల రమణగుప్త, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రంగా హనుమంతరావు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, కిసాన్‌సెల్ అధ్యక్షుడు దుంపా వెంకటేశ్వర రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మల్లాది వాసు, కోనా ధనికుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు, గద్దల మాధురి మాజీ సర్పంచ్‌లు చిట్టిబాబు, హరిబాబు, కర్నాటి రామారావు నాయకులు నిడమానూరు వంశీ, పారుపల్లి విజయ్, దారా బాలరాజు, పాటిబండ్ల సత్యంబాబు, దేవిశెట్టి రంగారావు, యన్నం కోటేశ్వరరావు, చావలి రామరాజు, అద్దంకి రవి, కరివేద సుధాకర్, బివిఆర్, మిరియాల కాశీ, జహంగీర్, గొల్ల మండల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బిల్లుపాడులో మా ఇంటి మణిదీపం

తల్లాడ, మే 21 (ఆంధ్రజ్యోతి): తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం మా ఇంటి మణిదీపం కార్యక్రమం నిర్వహించారు. బిల్లుపాడుకు చెందిన తుమ్మ సునిత, సైదులు దంపతుల రెండోసంతానం ఆడబిడ్డ జన్మనిచ్చిన సందర్భంగా మండల ప్రత్యేకాధికారి శివప్రసాద్ వారికి స్వీట్లు పండ్లు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు దంపతులను సత్కరించి సర్టిఫికెట్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్‌బాబు, ఏసీడీపీవో నవ్యశ్రీ, డాక్టర్ నీష్మ, సూపర్‌వైజర్లు రోజా, రత్నకుమారి, సత్యవతి పాల్గొన్నారు.

కారేపల్లిలో..

కారేపల్లి: ఆడబిడ్డ పుట్టినింటికి మణిహారం లాంటిదని ఎంపీడీవో సురేందర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఈట్యాతండాలో గుగులోత్ మోహన్, సుజాత నివాసంలో మా ఇంటిమణిదీపం కార్యక్రమంలో భాగంగా దంపతులను అధికారులు సన్మానించారు. ఇటీవల మోహన్, సుజాత దంపతులు ఆడబిడ్డకు జన్మించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు గ్రామంలోని మోహన్ ఇంటికి వెళ్లి కలెక్టర్ ఆదేశాల మేరకు స్వీట్‌బాక్స్, ప్రశంసపత్రాన్ని అందించారు.

తుమ్మలపల్లిలో..

పెనుబల్లి: మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో బుధవారం మాఇంటి-మణిదీపం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆడపిల్లకు జన్మనిచ్చిన ప్రవీణ్‌కుమార్, అరుణదంపతులతోపాటు అమ్మమ్మ, తాతయ్య మరియమ్మ, రాఘవులను ఏసీడీపీవో మెహరున్నీసా బేగం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్, అరుణదంపతులకు ధ్రువపత్రం, స్వీట్‌బాక్సును అందజేశారు.

మాదాపురంలో..

ముదిగొండ: మండలంలోని మాదాపురం గ్రామంలో బుధవారం మాఇంటి-మణిదీపం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆడపిల్లకు జన్మనిచ్చిన దేరంగుల నవ్య, దేవేందర్ దంపతులను శాలువాలతో సన్మానించి స్వీట్‌బాక్సు, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్‌రావు, ఏసీడీపీవో శారదాశాంతి, సూపర్‌వైజర్ ఉమారాణి, సీహెచ్‌వో మధుసూదన్‌రావు, పల్లె దవాఖానా డాక్టర్ ప్రవీణ్‌కుమార్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి, ఏఎన్ఎం కృష్ణమణి, పద్మ, ఉమ, ఆశాలు పాల్గొన్నారు. ఆ దంపతులను అధికారులు అభినందించారు.

తల్లిలాంటి భూమిని కాపాడుకోవాలి: ఎమ్మెల్యే



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాగమయి

తల్లాడ, మే21 (ఆంధ్రజ్యోతి): తల్లిలాంటి భూమిని కాపాడుకోవాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి తెలిపారు బుధవారం మండలంలోని గంగదేవిపాడు సొసైటీ కార్యాలయంలో రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సదర్భంగా సొసైటీ ఛైర్మన్ తూము వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భూసారాన్ని పరిరక్షించడం ద్వారా పంటల అధిక దిగుబడుల సాధించవచ్చని తెలిపారు. వరి కొయ్యలు పత్తి, మిర్చి కట్టెను తగులబెట్టడం వల్ల భూమిలోని పోషాలకు నశించి భూసారం క్షీణిస్తుందన్నారు. రైతుల అవసరాల మేరకు పచ్చిరొట్ట విత్తనాలు, ఎరువుల సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన విధంగా ఆధునిక పద్ధతుల్లో సాగుచేయాలని తెలిపారు. శాస్త్రవేత్తల సూచనలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ తూము వీరభద్రరావు, ఏఎంసీ ఛైర్మన్ బాగం నీరజ, తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీడీవో సురేష్‌బాబు, ఏవో ఎండీ తాజుద్దీన్, ఎస్‌ఐ బి. కొండలరావు సొసైటీ మాజీఛైర్మన్లు దగ్గుల రఘుపతిరెడ్డి, దుండేటి వీరారెడ్డి, మాజీసర్పంచ్‌లు కొమ్మినేని ప్రభాకరరావు, పోట్రుశరత్,బాబు, రవి, సీఈవో సరికొండ రాకేష్ పాల్గొన్నారు.

భూ సర్వేను పరిశీలించిన కలెక్టర్



సర్వే గురించి వివరిస్తున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఎర్రుపాలెం, మే21(ఆంధ్రజ్యోతి): మండలంలోని మొలుగుమాడు గ్రామంలో నిర్వహిస్తున్న భూ సర్వేను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ బుధవారం పరిశీలించారు. రాష్ట్ర పభుత్వం నిర్వహిస్తున్న భూ భారతి చట్టం 2025 మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టిన భూ సర్వేలో మొలుగుమాడు గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన విషయం విదితమే. దీనిలో భాగంగా నిర్వహిస్తున్న భూసర్వేను కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తనిఖీచేశారు. ఈ సందర్భంగా భూసర్వే పై మ్యాప్ ద్వారా రైతులకు అవగాహణ కల్పించారు. భూసర్వే నిర్వహించే పద్ధతిని రైతులకు వివరించారు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో సరిహద్దు సర్వే ముగిసిన వెంటనే మొదటి విడతగా వ్యవసాయ భూములను సర్వే చేస్తారని, రైతులు తమ భూమి హద్దులను చూపిస్తే వాస్తవిక భూమిని సరిచూసి రికార్డుల్లో పొందుపరుస్తారని తెలిపారు. ప్రతిభూమికి సర్వే మ్యాపు కూడా ఉంటుందని త్వరలో అధికారికంగా ఉపముఖ్యమంత్రి రెవెనర్యూశాఖ మంత్రి చేతులుమీదుగా అధికారికంగా భూ సర్వేను ప్రారంభిస్తారన్నారు. భూసర్వేకు రైతులందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాసులు, తహసీల్దార్ ఉషాశారద, ఆర్ఐ రవికుమార్, మండలసర్వేయర్ రాజశేఖర్, రెవెన్యూశాఖ నిపుణుడు గంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు పరామర్శ



లక్ష్మీతాయారమ్మకు నివాళులర్పిస్తున్న విజయ్‌బాబు

సత్తుపల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): సత్తుపల్లి మండలంలో పలు కుటుంబాలను టీజీ ఐడీసీ ఛైర్మన్ మువ్వా విజయబాబు బుధవారం పరామర్శించారు. బేతుపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శివా వేణు మాతృమూర్తి లక్ష్మీ తాయారమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె చిత్రపటానికి విజయబాబు పూల మాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను కలసి సానుభూతి తెలిపారు. సదాశివునిపాలెంలో ఆళ్ల మురారి మృతి చెందగా ఆయ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

డిప్యూటీ సీఎం సతీమణి ప్రత్యేక పూజలు



నాచారం ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మల్లు నందిని

ఏన్కూరు, మే21(ఆంధ్రజ్యోతి): డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని బుధవారం మండలంలోని గార్లఒడ్డు శ్రీలక్ష్మీనరసింహస్వామి, నాచారం వెంకటేశ్వరస్వామి దేవాలయాలను సందర్శించారు. ముందుగా వీరభద్రస్వామి, పద్మావతి అమ్మవారు, అద్భుత వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణనరేంద్రకుమార్, సొసైటీ ఛైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీఛైర్మన్ భూక్యాలాలునాయక్, మండలనాయకులు మేడా ధర్మారావు, లచ్చిరాంనాయక్, వీరునాయక్, నల్లమల శివకుమార్, దళపతి భువనేశ్వరరాజు, గిద్దగిరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణం ప్రారంభం

బోనకల్: మండలంలోని జానకీపురం గ్రామంలో బుధవారం చేబ్రోలు అగ్రో ఏజెన్సీస్ పేరుతో ఉన్న ఎరువుల దుకాణాన్ని డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని ప్రారంభించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, రమ దంపతుల ఆహ్వానం మేరకు ఆమె హాజరయ్యారు. గ్రామంలో పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులకు ఎరువులు, పురుగు మందులు సరసమైన ధరలకు అందించాలని కోరారు. ఎరువులు, పురుగు మందుల వినయోగంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు పైడిపల్లి కిషోర్‌కుమార్, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గాలి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న మట్టా దయానంద్

కల్లూరు, మే21 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి గాను అవసరమైన స్థలాన్ని బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ పాఠశాలకు గాను ప్రభుత్వం రూ. 200 కోట్లు మంజూరు చేయనున్నది. కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేంద్రగౌడ్ పర్యవేక్షణలో చెన్నూరు గ్రామ సమీపాన గల ప్రభుత్వ భూమి 22 ఎకరాలు సేకరించారు. దీంతో ఈ పాఠశాల గాను అవసరమైన విధంగా సీసీ రహదారికి, తాగునీటి తదితర వసతి సౌకర్యాల కల్పనకై కావాల్సిన భూమిని ఇచ్చేందుకు రైతులు కూడ ముందుకు వచ్చారు. ప్రభుత్వం నుంచి ఈ పాఠశాల భవనాలకు నిధులు కేటాయించగానే త్వరలో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టే అవకాశాలు ఉన్నాయని తెలిసింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ బాగం నీరజదేవి తహసీల్దార్ పి సాంబశివుడు, కాంగ్రెస్, టీడీపీ నాయకులు మోహన్‌రావు, అన్నమరాజు, గోపాలరావు, కేవీ, జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

తీగలబంజర మాజీ సర్పంచ్ మృతి



కొణిజర్ల,మే21(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తీగలబంజర గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొలిపాక కమలమ్మ(70) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మృతురాలికి కుమారుడు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డే నారాయణరావు, రాంపుడి రోశయ్య, గన్ను మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు పోట్ల శ్రీను, మాజీ జడ్పీటీసీ పోట్ల కవిత కమలమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆమె మృతి పట్ల పలువురు నివాళులు అర్పించారు. ఆమె మరణం తీరని లోటని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.